WIN 5 SAREES
GET ONE Free RAFFLE TICKET OF A.P.WELFARE FUND ON EACH PURCHASE OF 25 Rs. CLOTH
MEHER CLOTH SHOP MAJETI RAMAMOHAN RAO VIJAYAWADA

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56. సంచిక 127

విజయవాడ, బుధవారం 6-8-1969 THE ANDHRA PATRIKA ఉదయం ** 6 పుటలు 12 పైసలు

నీల్-కాల్ శ్రేష్ఠమైన ఫౌంటెన్‌సిరా
NEEL-KAAL INKS For Superior pens
KALA PARISHAT P.B.No.329 GUNTUR-4. A.P

"సిద్ధాంతసమస్యలపై అమీతుమీ తేల్చుకొనే పోరాటానికి సిద్ధం"

ఢిల్లీ బహిరంగ సభలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రకటన

ప్రజాస్వామ్యం ప్రవర్ధమానం చేసే చర్యలు నిరసించే వారిపై విమర్శ

ప్రయివేటురంగం స్థితిగతులు పర్యాప్తం జరిపిస్తే ఏమి చేస్తారని ప్రశ్న

న్యూఢిల్లీ, ఆగస్టు 5 :

రాబోయే జరపాలని తన ప్రత్యర్థులకు విమర్శకులకు ఉబలాటంగా వున్నట్లయితే, భారత ప్రజలు అనుమతిని తేల్చుకోడానికి సిద్ధంగా వున్నారని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడిక్కడ ప్రకటించారు.

ఇలాంటి సిద్ధాంత సంబంధమైన పోరాటం జరుగుతున్నదేగాని మనకి ఒకటే కాదని ఆమె అన్నారు.

కార్మికుల, కర్షకుల, పర్తుకుల, కూలీల బ్రహ్మాండమైన సభలో శ్రీమతిగాంధి ప్రసంగిస్తూ, ఈ దేశప్రజలపట్ల తనకు విశ్వాసం వున్నదనీ, అనుమతిని తేల్చుకోవలసిన పరిస్థితి ఏర్పడినట్లయితే విజయం మనదేనని ఆమె పేర్కొన్నారు.

ప్రధానమంత్రి పెద్దలకి దొరణిలో మాట్లాడుతూ తనకు సవాలులు లేదా చెదరింపులు చేస్తే అలవాటు లేదని, కాని ఇతరులు తనను బెదరిస్తూవుంటే తానుమిన్నకుండ జాలనని అన్నారు.

ఈ పోరాటాన్ని తానుకోరడం లేదని, తనపై రుద్దుతున్నారని ఆమె చెప్పారు. ప్రజలకోసం నిలబడవలసివస్తే తాను వెన్ను చూపబోనని, ప్రజలకోసం కొద్దిమంది వ్యక్తులపై పోరాటం జరుపగలనని ఆమె అన్నారు.

నిజమైన ప్రజాస్వామ్యాన్ని ప్రవర్ధమానం చేయడానికి ఒకే ఒక చర్యతీసుకున్నందుకు ఇంత గొడవ జరిగితే మిగతా చర్యలు తీసుకుంటే ఏమి అవుతుందని ఆమె ప్రశ్నించారు.

అతిపెద్దదయిన లక్ష్యసాధనలో బ్యాంకుల జాతీయం ఒక చిన్న చర్యమాత్రమేనని శ్రీమతి గాంధి అన్నారు. మనం అదేనగానే పురోగతి ప్రారంభించామని, ఇంకా ఎన్నో అర్థవంతమైన తీసుకోగలమని ఆమె చెప్పారు.

ప్రభుత్వరంగాన్ని బ్యాంకుల జాతీయాన్ని విమర్శిస్తున్నవారు ప్రయివేటురంగం సంస్థల గురించి పర్యాప్త జరుపడానికి సిద్ధపడగలరా అని ఆమె ప్రశ్నించారు.

బ్యాంకుల జాతీయంవంటి చిన్నచర్యలు ఇంతగోలకు కారణమైతే ప్రయివేటురంగం పై పర్యాప్త జరిపించితే ఏమిజరుగుతుందని ఆమె అడిగారు.

---:o:---

ఇందిరాగాంధి మొరార్జీచర్చలు

ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిపై

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : మాజీ ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధీతో పార్లమెంటులోని ఆమె కార్యాలయంలో కలిసికొని 25 నిమిషాల సేపు సంప్రదింపులు జరిపారు.

ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిని గురించి వీరు చర్చించినట్లు తెలుస్తోంది.

రెండువారాల క్రితం ప్రభుత్వంనుంచి శ్రీ మొరార్జీ రాజీనామా ఇచ్చిన తరువాత వీరిరువురూ సమావేశం కావటం ఇదే ప్రథమం.

సమావేశాన్ని గురించి ఏమి చెప్పడానికీ శ్రీ మొరార్జీ అంగీకరించలేదు.

సమావేశంనుంచి బయటికి రాగానే విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ మొరార్జీ సమాధానమిస్తూ, ఉపరాష్ట్రపతి పదవికి కాంగ్రెస్ అభ్యర్థిని నిర్ణయించడంలో ఎలాంటి చిక్కు ఉండదనే తాము భావిస్తున్నామన్నారు. ఈ అభ్యర్థిని ఎన్నిక చేయడానికి నేటి సాయంకాలం జరుగనున్న పార్లమెంటరీ బోర్డు సమావేశం సాఫీగా జరగలదని తాము ఆశిస్తున్నామన్నారు.

---:o:---

త్రివేంద్రం, ఆగస్టు 5 : కేరళ రాష్ట్ర సభలో ప్రతిపక్షాల గ్యాలరీనుంచి ఇరువురు జనసంఘం వాలంటీర్‌లు నినాదాలు చేస్తూ, కరపత్రాలు జల్లారు. ఈ నేరంపై వారికి 2 మాసాల జైలుశిక్ష విధింపబడ్డది.

కొత్తగూడెంలో అల్లరిమూకలపై పోలీసు కాల్పులు

ఇద్దరు మృతి : అరుగురికి గాయాలు

కొత్తగూడెం, ఆగస్టు 5 : నేటి ఉదయం అంతరంగిక వ్యవహారాలమంత్రి శ్రీ జలగం వెంగళరావు అభినందన సభ జరుగుతున్నదానా చంద్రఆడిటోరియం హాలువద్ద పోలీసులు కాల్పులు చేయగా ఇద్దరు మరణించారు. ఆరుగురికి గాయాలు తగిలాయి.

చనిపోయినవారిపేర్లు రామచందర్ వయసు 25. దస్తగిరి వయస్సు 10. గాయపడిన వారిలో పదవయ అనే కాలేజి విద్యార్థి పరిస్థితి ప్రమాదంగా వున్నట్లు తెలుస్తున్నది.

గాయపడినవారిని బొగ్గుగనుల ఆసుపత్రిలో చేర్చారు.

పోలీసులు మొత్తం 12 రౌండ్లు పేల్చినట్లు తెలుస్తున్నది.

ఈ బొగ్గుగనుల పట్టణంలో పరిస్థితి ఇప్పుడు ఉద్రిక్తంగా వుంది. పూర్తి బంద్ అమలు జరిగింది.

ముందు జాగ్రత్తకోసం పోలీసులు నేటి ఉదయం ప్రజాసమితి, విద్యార్థుల కార్యాచరణసంఘం నాయకులలో కొందరిని అరెస్టు చేశారు.

ఆడిటోరియంహాలుముందువేసిన గుంపులు తెలంగాణా అనుకూల నినాదాలు చేశారు. ప్రదర్శనలు జరిపారు.

పోలీసు కాల్పులను పట్టణ ప్రజాసమితి కమ్యూనిస్టుపార్టీ, సింగరేణి బొగ్గుగనుల కార్మిక సంఘం ఖండించాయి. న్యాయమూర్తి విచారణను కోరాయి.

గుంపు చేసిన దుర్మార్గంవల్ల ఒక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్, ఇద్దరు సబ్—ఇన్‌స్పెక్టర్లు, ఇద్దరు పోలీసులు గాయపడినారని ఆంధ్రపత్రిక హైదరాబాద్ ప్రతినిధి తెలియజేస్తున్నారు.

ఉదయం 10 గంటలకు రాష్ట్రప్రభుత్వ అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ జలగం వెంగళరావు కొత్తగూడెంలో ఒక హాలులో ఉపన్యసిస్తున్నారు. బయట ఏదో జరిగిన ఖర్చుతో నాలుగైదు ఇంట్లో పోగయినారు. ఒక టపాకాయలు పేల్చి తమ రాక తెలియజేశారు. తరువాత ఇద్దరు పోలీసులు వెంటపడి తరిమారు. ఆయన

ట్రయినింగు

అసిస్టెంటు స్టేషన్ మాష్టర్లుగను, టికెట్ ఆపరేటర్ల ఉద్యోగములకు శిక్షణ ఇవ్వబడును. ఉచిత నివాసములకు నిర్దార్థలు తెలుపుడు. N.T.T. College, (Recognised) Suryaraopet, Vijayawada-2

కనిపించుటలేదు

శ్రీ. వేంకటరెడ్డి!

మమ్మల్ని ఇంటినుండి వెళ్ళకుండా వెళ్ళవద్దని నీ తల్లి చాల చాల ప్రమాదకర స్థితిలో వున్నది. నీ తల్లిని చూడాలని వుంటే ఈ వార్త చూసిన తక్షణం యింటికిరావలెను. నిన్ను యింటి వద్ద ఎవరూ ఏమీ అనరు. నీకు డబ్బు అవసరమైతే వెంటనే ఇంటికి పుత్రరం ప్రాసినచో పంపగలను.

నీ తండ్రి: కె. వెంకటరామిరెడ్డి.
మాలిపోలీస్, కామారెడ్డి.

కావలెను

క్రాప్పు టీచర్లుగను, ఫీల్డుమెన్ II గను మెట్రిక్యులేషను పని చేయుటకు శిక్షణ పొందే నిమిత్తం కనీసము 8 వ తరగతి పాసు అవ వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. శిక్షణ 4 నెలలు. స్టయిపెండ్సుకలవు. అమలాపురం, కాకినాడ, వైజాగ్, గుంటూరు, కడప మొదలగు సెంటర్సులలో చేరదలచిన వారు పూర్తి వివరములకు దిగువ అడ్రసుకు రు. 1 ఎం. ఓ. చేయవలెను.

ప్రిన్సిపాల్.
S. S. V. Ag. Technical Institute
Main Road, Amalapuram (E.G.)

కావలెను

శ్రీ వివేకానంద జూనియర్ కాలేజి అండ్ హయ్యర్ సెకండరీ స్కూలు, గిద్దలూరు (కర్నూలు జిల్లా) 1969-70 సంవత్సరమునకు శిక్షణ పొందిన పోస్టు గ్రాడ్యుయేట్లు I శేష II వ తరగతివారు ఫిజిక్సు, కెమిస్ట్రీ బాటనీ, జువాలజీ, ఎకనమిక్సు, తెలుగులకును, శిక్షణ పొందిన గ్రాడ్యుయేట్లు మాథెమెటిక్సు, ఫిజిక్సు, సోషల్ స్టడీస్‌లకు, గ్రేడు II తెలుగు పండితులు కావలెను. ఈ ప్రకటన తేదీ మంచి వారంరోజులలోగా కరస్పాండెంటుకు దరకాస్తుచేసూ, ఒక కాపీని జిల్లా విద్యాశాఖాధికారి, కర్నూలు వారికి పంపవలెను.

బహిరంగ వేలం ప్రకటన

మద్రాసురాష్ట్రములోని తిరువీదిమలై గ్రామంలో వేంచేయియున్న శ్రీ రంగనాథస్వామి దేవస్థానం తాలూకు ఒంగోలు తాలూకా దశరాజుపల్లె గ్రామంలో T.D.NO.540 S. NO. 358 రులోని డు. 6-08 ట్లు భూమిని తే. 10.8.69 ది సాయంత్రం 3 గంటలకు కరవది గ్రామంలో శ్రీ సీతారామస్వామి దేవస్థానం ముందు దేవాదాయ ధర్మాదాయ డిపార్టుమెంటు వారట్ట అసిస్టెంటు కమిషనరు వారి సమక్షములో బహిరంగవేలము మే విక్రయించబడును గన వేలము పాట షరతుల ప్రకారం కొనదలచుకొన్న వాళ్లు వేలము పాటలో పాల్గొనవచ్చును.

ఇట్లు, సి. ఎస్. పరమప్పన్.
Hereditary Trustee,
Sri Rangaanathaswamy
Devastanam, Thiruneerumalai.

ఏలూరు మునిసిపాలిటి

ప్రకటన

1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83 వ సెక్షను ననుసరించి యిందు మూలముగా యీవిషయంతిని జారీ చేయబడిన ప్రకటన.

1965 సం. రపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83 వ సెక్షనుననుసరించి యిందు మూలముగా యీవిషయంతిని తెలియజేయునది ఏమనగా ఏలూరు మునిసిపల్ కమ్మిటి వారు ది. 1-3-69 వ తేదీ నెం. 344 గల తీర్మానములో 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములోని 81 మరియు 85 సెక్షనులననుసరించి యిందు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారి ది. 17-6-68 వ తేదీ గల మెమోరాండము నెం. 6103-II/65-23 ఎం.ఎ.నను పరించి ది. 1-4-69 నుండి ఏలూరు మునిసిపల్ పరిధిలోని ప్రత్యేకముగా నిర్ణయించిన ప్రదేశములకు పురపాలకోద్యోగులు వ్యవసాయ భూములకు సైన, అట్టి భూములపై లేదా వ్యవసాయ డిపార్టుమెంటు వారు పనులు చేయుచున్నారో వెనుకన్నూ సైన 1/4 వ భాగము అస్తి పన్నును విధించుటకనుగుణ్యేంచబడినది. సదరు కమ్మిటి వారి ప్రతిపాదనను ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని సెక్షను 81(2) ప్రకారము స్థానికమునగను, మరియు ది. 28-3-69 తేదీగల ఆంధ్రపత్రికలోను ప్రకటన తేదీ అగాయతు 30 దినములలోగా అక్షేపణలు వున్నయెడల వాటిని కమ్మిటి వారికి పరిశీలన నిమిత్తము పంపుకొనుటకు మొట్టమొదటి సారిగా ప్రకటించబడినది.

ఎట్టి అక్షేపణలూ రాకపోయిన యెడల ఏలూరు మునిసిపల్ కమ్మిటి వారు ది. 28-6-69 తేదీన నెం. 89 రు. గల తీర్మానములో ముందట పుట్టించిన తీర్మానము ప్రకారము సదరు పన్ను 1-4-1969వ తేదీనుండి సైటు ప్రకారము వసూలు చేయుటకు నిర్ణయించబడినది.

గమనిక: సదరు సైటు భూములకు సైన తెలియబరచిన రేటు ప్రకారము 1.4.1969 నుండి అస్తిపన్ను వసూలు చేయబడును.

(సం.) ఎం ఏ రషీద్,
సెక్రటరీ

ట్రాక్టరమ్ము కొనుగోలుపై నిర్బంధాలు విధింపు

లోక్‌సభలో మంత్రి ఫక్రుద్దీన్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5

కార్లు కొనుగోలు చేసిన వారు వాటిని తిరిగి అమ్మడంపై ప్రభుత్వం విధించిన పరిమితులవలెనే, ట్రాక్టర్లు కొనుగోలు చేసిన వారు వాటిని తిరిగి అమ్మడంపై నిర్బంధాలు విధించడం జరుగుతుందని, పారిశ్రామిక అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు లోక్‌సభలో సూచించారు.

కార్లను కొనుగోలు చేసినవారు రెండు సంవత్సరాలవరకు వాటిని తిరిగి అమ్మడానికి వీలు లేదు.

శ్రీ ఎస్. కె. తారూరియా ప్రశ్నకు సమాధానమిస్తూ, ట్రాక్టర్ల దొంగవ్యాపారం జరుగుతున్నట్లు, కొన్ని ఫిర్యాదులు వచ్చినట్లు ఆయన అంగీకరించారు.

ట్రాక్టరు, నష్టంయిది వెయ్యి రూపాయల అడ్వాన్సు కట్టాలని కొందరు ట్రాక్టర్ సర్వకులు కోరుతున్నట్లు ఒక ఫిర్యాదు వచ్చిందని, వంద రూపాయలకన్నా హెచ్చు అడ్వాన్సు కోరరాదని ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు.

ట్రాక్టర్ల ఉత్పత్తి పెంపుదలకు ప్రభుత్వం సాధ్యమైనదంతా చేసిందని ఆయన అన్నారు. 30 వేల ట్రాక్టర్ల ఉత్పత్తికి లైసెన్సు లివ్వగా, 14 లేక 15 వేల ట్రాక్టర్లు మాత్రమే ఉత్పత్తి అయినవని ఆయన చెప్పారు. ఈ ఏడాది సుమారు 20 వేల ట్రాక్టర్లు ఉత్పత్తి కాగలవని ఆయన తెలిపారు.

ట్రాక్టర్ల ఉత్పత్తి పరిశ్రమకు లైసెన్సింగ్ పద్ధతి తొలగించడం జరిగిందని, ట్రాక్టర్ల ఉత్పత్తికి ప్రభుత్వం పారిశ్రామికులను ప్రోత్సహిస్తున్నదని ఆయన వివరించారు.

20 హార్స్‌పవర్ కన్నా తక్కువ శక్తి గల ట్రాక్టర్లను ఉత్పత్తి చేయరాదనుకోరడం కోవలేయమని, తక్కువ హార్ పవర్ గల వాటిని ప్రభుత్వ రంగంలో ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదని ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టుపై త్వరలో నిర్ణయం జరగగలదని ప్రాజెక్టు పూర్తి అయితే అదనంగా 50 వేల ట్రాక్టర్లు అభ్యం కాగలవని ఆయన పేర్కొన్నారు.

1973-74 ఆరుకు దేశంలో 58 వేల ట్రాక్టర్లు అవసరం కాగలవని ప్రణాళికా సంఘం అంచనా వేసిందని, కాని ఈ ఏడాది 70 వేల ట్రాక్టర్లు, 1973-74 లో 90 వేల ట్రాక్టర్లు అవసరమని వ్యవసాయ శాఖ తెలిపినదని ఆయన అన్నారు.

ప్రణాళికా సంఘం అంచనా అవాస్తవికమైనదని, ఏటా 1,30,000 ట్రాక్టర్లు అవసరమని శ్రీ రణజీత్‌సింగ్ వివరించారు.

(యు. ఎస్. ఐ.)

శ్రీకాకుళం జిల్లాలో శాంతిభద్రతలు

పునరుద్ధరణకోసం శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5 : శ్రీకాకుళం జిల్లాలో నక్సలైటుల అత్యాచారాల వల్ల ఏర్పడిన పరిస్థితిని శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ గౌతులచ్చన్న రాష్ట్ర గవర్నర్ శ్రీ కుందూభాయ్ దేశాయ్‌కి, ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి వివరించారు. మొదటి తేదీన గవర్నర్‌ను, మూడవ తేదీన ముఖ్యమంత్రిని ఆయన కలుసుకున్నారు.

బయలు ప్రాంతాలలో నివసిస్తున్న జనులు లేని వీరలసాంఘిక ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, శాంతి పునరుద్ధరణతో పాటు సర్వత ప్రాంతాలలో ఉండే గిరిజనుల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవాలని శ్రీ లచ్చన్న కోరారు. నక్సలైటులు జెడరకు గురయిన ప్రాంతాలలో లోటు చేయడం మైనర్ ఇరిగేషన్, నుంజరులు సంచార గృహనిర్మాణాలు, విద్య, మంచినీరు, తదితర ప్రాథమిక కార్యాలు సమకూర్చాలని శ్రీ లచ్చన్న చెప్పారు.

వర్తమాన సంవత్సరంలో పంటధార ప్రాజెక్టు పనిని చేబూనే విషయం, కూ 12 లక్షల వ్యయమయే గొనుమరిగడ్డ — బీలబత్తి మైనర్ ఇరిగేషన్ పథకం చేబూనని విషయం ముఖ్య మంత్రితో శ్రీ లచ్చన్న చర్చించారు.

కేంద్ర బుణం, సహాయంగా అభివృద్ధి కూ. 230 లక్షల మొత్తం కీంద తుఫాన్ బాధిత సహాయ కార్యక్రమాల కింద ఆల్టైనర్ ఇరిగేషన్ పథకం చేబూనడంలో ప్రభుత్వం కలిమైన అంశాన్ని ఆయన గర్తించారు.

శ్రీ లచ్చన్నతో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సమగ్రంగా చర్చించారు.

నక్సలైటుల జెడరకు గురయిన ప్రాంతాలలో భూములు లేని వీరలు, పెద్యాబ్ధ తెగల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం శక్తి వంచన లేకుండా కృషి చేయగలదని ముఖ్య మంత్రి చెప్పారు.

ముందుగా అభివృద్ధి పన్ను చెల్లించడానికి ఆయకట్టు రైతులు అంగీకరిస్తే, పరుగు పంచదర్శ ప్రణాళికలో పంటధార ప్రాజెక్టుపై చేర్చడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయగలమని ముఖ్యమంత్రి చెప్పారు.

గొనుమరిగడ్డ — బీలబత్తి పథకం చేబూనగలమన్నారు.

భారత్ బకాయి చెల్లింపులో జపాన్ సహాయం

టోక్యో, ఆగస్టు 5: జపాన్‌కు భారత్ బకాయి పడివున్న 704 కోట్ల ఎన్‌లు (88 కోట్ల రూపాయలు, అప్పు చెల్లింపు ప్రణాళికను సరళ వ్రాసుకునే ఒప్పందం ఉభయ దేశాలు నిన్న యిక్కడ సంతకాలు చేశాయి. ఈ బకాయి 1970 మార్చి నాటికి చెల్లించబడవలసి వున్నది.

జపాన్ ఎగుమతులు, దిగుమతులు బ్యాంకు అధ్యక్షుడు శ్రీ తజషియుమిదా జపాన్ తరపున, భారత రాయబారి శ్రీ ఎస్. కె. జెనర్జీ భారత్ తరపున సంతకాలు చేశారు.

ఈ ఒప్పందం ప్రకారం ఈ బుబాన్ని 12 సంవత్సరాలలో 4 శాతం వడ్డీతో చెల్లించవలసి వున్నది. ఇందులో 3 సంవత్సరాలపాటు వడ్డీ వుండదు.

ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నిక

శ్రీ ఎస్. నాగప్ప నామినేషన్ దాఖలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : ఉపరాష్ట్రపతి పదవికి పోటీచేయనున్నట్టు తొలి అభ్యర్థి ప్రకటించారు నేడు రిటర్నింగ్ ఆఫీసరు శ్రీ బి. ఎన్. తెలెట్టి వద్ద దాఖలు అయింది.

బళ్ళారి (ఆంధ్రప్రదేశ్) నాగప్పగారు శ్రీ ఎస్. నాగప్ప తన అభ్యర్థిత్వాన్ని దాఖలు చేశారు. పార్లమెంటు సభ్యులు సమర్థించారు, [illegible] నాగాలాండ్ [illegible] సభ్యులు [illegible] ఉన్నారు. అభ్యర్థి పత్రాలు తమ సంతకాలు చేశారు.

ఆగస్టు 9.

నాగభూమిలో కాల్పుల విరమణ ఒప్పందం రద్దుకాదు

— స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 :

నాగభూమిలో కాల్పుల విరమణ ఒప్పందాన్ని రద్దుచేసుకోవాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదని నేడు లోక్‌సభలో రక్షణమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ స్పష్టం చేశారు.

శ్రీ హేమబారువా (సి. ఎస్. పి) ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి రక్షణ మంత్రి సమాధానమిస్తూ నాగభూమిలో అరాచక చర్యలను అణచివేయడానికి గట్టి చర్యలుతీసుకుంటూనే, అజ్ఞాత నాగాలు చేపట్టిన చర్యలు విడనాడి ఇతర ప్రజలతో పాటు శాంతియుతంగా జీవించడానికి అవకాశం కలిగించేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తుందని వివరించారు.

గత కొద్ది రోజులుగా నాగభూమిలో జరిగిన సంఘటనలను రక్షణ మంత్రి ప్రస్తావించి, అజ్ఞాత నాగాలతో అతితీవ్రవాదులు తమ అమాయకులతో చిత్రహింసలకు తిరిగి కలిగించడానికి తెగింపు చర్యలకు తలపడుతున్నారని అన్నారు.

అజ్ఞాత నాగాలతో చర్చలు జరుపవలసింది నాగాలాండ్ ప్రభుత్వమేనని, దాని సలహాను పాటించి భారత ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఏ రాజకీయ పరిష్కారమైనా నాగభూమి ప్రభుత్వానికి కూడా ఆమోదకరంగా ఉండాలని శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు.

భారత భద్రతా దళాలపై నాగ విద్రోహులు ఇటీవల జరిపిన దాడుల దృష్ట్యా కాల్పుల విరమణ ఒప్పందాన్ని రద్దుచేయాలని కోరుతూ సావధాన తీర్మానం రాగా మంత్రి సమాధానమిస్తూ పై విధంగా చెప్పారు.

ఆగస్టు 1, 2, 4 తేదీలలో నాగ విద్రోహులు దాడులు జరిపి 10 మంది భద్రతా సభ్యులను కాల్చివేశారని శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటించారు.

ఈ ఏడాది మార్చి నుంచి జులై వరకు 12 మంది నాగ విద్రోహులు వధించబడ్డారని, 449 మంది భద్రతా దళాలకు లొంగిపోయారని, 567 మంది బంధించబడినారని పెద్ద సంఖ్యలో ఆయుధాలు, మందుగుండుసామగ్రి స్వాధీనపరచినారని ఆయన తెలిపారు.

శ్రీ రణబీర్‌సింగ్ (కాంగ్రెసు) అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ నాగవిద్రోహులు పాటిస్తోలో శిక్షణ పొందుతున్న సమయం అందరికీ తెలిసినదేనని, గత ఏడాదిన్నర తర్వాత నాగ విద్రోహులు మనుగడ ఏదీ వైశాలు పెళ్లలేదని చెప్పారు.

శ్రీమతి తారదా ముఖర్జీ (కాం) ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, నాగ విద్రోహులు సంఖ్య మంది ఉన్నారో చెప్పడం సమంజసం కాదని తెలిపారు.

రాజ్యాంగ మిచ్చిత్తి ప్రకటన

నంబూద్రిపాద్ ఖండన

త్రివేంద్రం, ఆగస్టు 5: రాజ్యాంగాన్ని భగ్నం చేయడానికి ప్రభుత్వాన్ని వినియోగించుకోవాలనీ, ప్రజలకు నష్టం చేయడానికి మారుగా వారిలో అసంతృప్తిని రేకెత్తించాలనీ, తమ మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఉద్దేశిస్తోందని శ్రీ ఎ. కె. గోపాలన్‌తో కలసి తాము చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారన్న విషయాన్ని కేరళ ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు శాసనసభలో ఖండించారు.

శాసనసభలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ కె. కరుణాకరన్ వాయిదా తీర్మానానికి అనుమతి ఇవ్వాలా, వద్దా అనే విషయంపై శ్రీ నంబూద్రిపాద్ మాట్లాడుతూ పై విధంగా చెప్పారు.

రాజ్యాంగాన్ని కరపత్రహించగలమని ప్రమాణం చేసిన శ్రీ నంబూద్రిపాద్ రాజ్యాంగానికి వ్యతిరేకంగా యిటువంటి భావాన్ని వ్యక్తం చేసినందువల్ల, ఆయన ముఖ్యమంత్రిగా కొనసాగడం న్యాయశాస్త్ర రీత్యా సరికి రాదని శ్రీ కరుణాకరన్ తమ వాదాలు తీర్మానంలో పేర్కొన్నారు. అందు వల్ల యీ ప్రకటనపై చర్చ జరగాలని ఆయన కోరారు.

ముఖ్యమంత్రి మాట్లాడుతూ, యీ విషయంపై చర్చకు అనుమతి యిస్తే ఎ. ఐ. సి. సి. కి ప్రధానమంత్రినివివరించి పలువురు సభ్యులు చర్చకు పిలుకురాగలరనీ, ఇలాంటి పరిస్థితి కలుగజేసే ఉద్దేశం తమకు లేదనీ చెప్పారు.

సమయాభావ ప్రకటన పూర్తి పాఠాన్ని సభకు సమర్పిస్తూ, పత్రికలలో ప్రచురితమైన తప్పుడు ప్రకటనపై తమకు తెలుపవద్దని సభ్యులను విజ్ఞప్తి చేస్తూ, తమందజేసిన పూర్తి పాఠాన్ని పరిశీలించవలసిందిగా కోరారు. రాజ్యాంగం పట్ల తమ నిష్ఠ విషయం అందరికీ తెలిసినదేనన్నారు. తమ విధానాలేమిటో చెప్పలేదన్నారు.

కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి. అచ్చమేనన్ ప్రధానమంత్రి ఢిల్లీకి పిలిచారా అనీ, యీ ప్రకటనపై వివరాలను కోరారా అని శ్రీ కరుణాకరన్, శ్రీ పి. ఎం. జార్జి ప్రశ్నించారు.

శ్రీ నంబూద్రిపాద్ జవాబిస్తూ తమకు శ్రీ దేవాన్‌కు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను వెల్లడించే సమయం యింకా రాలేదన్నారు.

ఉపాధ్యాయ మరణంపై న్యాయ విచారణ: లోక్‌సభలో చవాన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : జనసంఘ నాయకుడు దీనదయాళ్ ఉపాధ్యాయ మరణంపై న్యాయ విచారణ జరిపించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు హోంశాఖ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ సంఘటనపై ఒక న్యాయమూర్తితో సంప్రదించి ఈ విచారణ న్యాయమూర్తిని నియమిస్తారు.

రాజ్యసభలో ఇదేమాదిరి ప్రకటనను దేశ యోగక్షేమ సహాయ మంత్రి శ్రీ వి. సి. శుక్లా చేశారు.

శ్రీ పీతాంబరదాస్ (జ. సం) మాట్లాడుతూ, ఈ సంఘం పరిశీలనాంశాలను విస్తృత పరిధి విస్తృతంగా ఉండాలని కోరారు.

ప్రధాని ఇంటిముందు ధారణ

యత్నం విరమణ

ప్రధాన మంత్రి భవనం ముందు ఈరోజు ఉదయం ధారణ జరపాలని జనసంఘ సభ్యులు భావించారు. కాని ఉపాధ్యాయ మరణంపై న్యాయ సంఘాన్ని వేయాలన్నవారి కోర్కెను ప్రభుత్వం అంగీకరించిందని ప్రధాని తెలియజేసిన తర్వాత, ఈ ధారణ యత్నాన్ని విరమించారు. ప్రభుత్వ నిర్ణయాన్ని నేడే లోక్‌సభలో ప్రకటించడం జరుగుతుందని కూడా ఆమె చెప్పారు.

ధారణ చేయడానికి వచ్చిన వారిలో పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎ. బి. వాజపాయీ, శ్రీ బి. సి. త్యాగి, డాక్టర్ టి. ఎ. మజీద్, శ్రీ చాంద్‌గోయల్ ప్రభృతులు ఉన్నారు.

హైకోరు తీర్పుపై

డి. పి. మిశ్రా అప్పీలు

సుప్రీంకోర్టుచే ప్రత్యేక అనుమతి

న్యూఢిల్లీ, ఆగస్టు 5: 1962 పార్లమెంటు ఎన్నికలలో తాను గెలుపు పొందినట్లు కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ డి. పి. మిశ్రా హైకోర్టు తెల్పడంతో హైకోర్టు ఇచ్చిన తీర్పుపై అప్పీలు తీసుకొని వచ్చి సుప్రీంకోర్టు నేడు విచారణకు ప్రత్యేక అనుమతి యిచ్చింది.

అపీలు విచారణపై శ్రీ మిశ్రాతన్ని తన వాదనలు వేస్తూ ఇందులో చేయబడిన దరఖాస్తులు స్వీకరిస్తూ లోగడ హైకోర్టు తీర్పు యిచ్చినట్లయితే అయితే హైకోర్టు తీర్పు అమలుకనే 1967 ఎన్నికలలో శ్రీ మిశ్రా తిరిగి గెలవలేదు.

తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి శ్రీ జి. సి. షా అధ్యక్షతన రాజ్యాంగ ధర్మాసనం వారు నేడు శ్రీ మిశ్రాకు ప్రత్యేక అనుమతి యిచ్చారు.

హైకోర్టు తీర్పు దృష్ట్యా ఎన్నికల సంఘం గెలిచిన వ్యక్తిపై కేసు యివ్వటానికి సుప్రీంకోర్టు నిరాకరించింది.

ఒక ఉపఎన్నికలో కాస్టింగ్ వోటు యివ్వడం వల్ల ఆయనతో పోటీ చేసి ఓడిపోయిన శ్రీ కమల్ వారాయణశర్మ హైకోర్టులో దరఖాస్తు వేశారు. అనుమతించిన 7000 రూపాయల పరిమితికంటే 249.72 రూపాయలు అధికంగా ఖర్చు పెట్టారంటూ శ్రీ మిశ్రా అనర్హతి లోబడ్డారని హైకోర్టు తీర్పు యిచ్చింది.

భోనగిరిలో పాల కేంద్రం

నవంబరు నాటికి పనిచేయించే యత్నం

నల్గొండ, ఆగస్టు 5 : జిల్లాకలెక్టరు కృషివలితంగా, స్థానికుల ఉత్సాహాన్ని గమనించి, ప్రభుత్వం భోనగిరి, ఆలేరు, నార్కెట్‌పల్లిలో పాల శీతల కేంద్రాల స్థాపనకు అంగీకరించింది.

భోనగిరి పాల ఉత్పత్తిదారులు, తమ అధ్యక్షుడు శ్రీ కృష్ణ మూర్తి ద్వారా పాలప్రాజెక్టు అధికారులు, అధికారుల సమావేశంలో భోనగిరిలో పాలను సేకరించే పాలకేంద్రానికిగాను తమ వాటాగా. 10 వేలు చెల్లిస్తామని జిల్లాకలెక్టరు శ్రీ ఎస్. గ్రూవర్‌కు సమర్పించారు. 1969 నవంబరు నాటికి లక్ష రూపాయలు ఇవ్వడానికి పాల ఉత్పత్తిదారులు అంగీకరించారు.

భోనగిరిలో పాల కేంద్రం భవనాన్ని అక్టోబరు 17 నాటికి సబ్-కలెక్టరు అభ్యాయిషి క్రింద నిర్మించాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. నవంబరు నెలలో యంత్రాల ఆమరిక పూర్తి అవుతుంది. నవంబర్ నెలలో జన్మదినోత్సవం నాటికి ఈ కేంద్రం పని చేయడం ప్రారంభిస్తుంది.

ఆలేరు, నార్కెట్‌పల్లి కేంద్రాలను 1970 జనవరి 26 నాటికి పని చేయించాలని సంకల్పించారు.

జీవితభీమా ప్రీమియంరేట్లు తగ్గింపు సమస్య

న్యూఢిల్లీ, ఆగస్టు 5 : జీవిత భీమా ప్రీమియం రేటులు తగ్గింపు సమస్యను గురించి యోగ్యులతో నివేదికపై తుది నిర్ణయానికి జీవితభీమా కార్పొరేషన్‌కు మూడు నెలల వ్యవధి ఇచ్చామని ఆర్థికశాఖలో ఉపమంత్రి శ్రీ జగన్నాథరావు నేడు రాజ్య సభలో వెల్లడించారు.

1968 జనవరిలో వచ్చిన ఈ నివేదిక కార్పొరేషన్ పరిశీలనలో కలదని, ఈలోగా 2 మరితర విషయాల పరిశీలనకు నియమించిన మొరార్జీ సంఘం నివేదిక కోసం ఎదురు చూస్తున్నామని కూడా ఆయన అన్నారు.

ప్రాంతీయ పరిశోధనా కేంద్రం తలపెట్టిన పైలట్ ప్రాజెక్టు

కేంద్రపరిశోధనా మండలి నియమించిన నిపుణుల సంఘంచే నిలుపుదల

హైదరాబాద్, ఆగస్టు 5 : పైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాశాలవారు ప్రతిపాదించిన పెద్ద ప్రయోగాలు చేయకుండా, ఒక పైలట్ ప్లాంటు వారు నిర్మాణ కేంద్రాన్ని (కాంక్రీటైజేషన్ స్కీంలో) ఏర్పాటు చేసినందుకు, కేంద్ర పారిశ్రామిక శాస్త్ర పరిశోధనా మండలివారు నియమించిన నిపుణుల సంఘం వారు తీవ్రంగా విమర్శించారు. ఇది చాలా ఖర్చుతో కూడిన కార్యక్రమం గనుక ప్రత్యేక ప్రయోగాలు కొన్ని చేయటం అవసరమని వారు భావించారు.

ఈ నిపుణుల సంఘంవారు ఈ పైలట్ పథకానికిగాను తప్పించుకున్న యంత్ర పరికరాలను రద్దు చేయమని కోరారు. ఆ పైన రద్దు చేయటానికి వీలు లేని పక్షంలో ఆ యంత్ర పరికరాలను నిర్జీవ పరుపుల కర్మాగారానికి మళ్లించమని కోరారు. ఇదిసాధ్యం కాని పక్షంలోనే దానిని ఒక ప్రయోగ కేంద్రంగా ఉపయోగించమని వారు సూచించారు.

1962 నవంబర్ ఈ పైలట్ పథకం 21 లక్షల రూపాయల అంచనా కాగలదన్న ఉద్దేశ్యంతో నిర్మాణం తీసుకోవడం జరిగింది. కాని దరిమిలా ఖర్చులు అంచనాలలో అది 107 లక్షల రూపాయలకు పెరిగింది. పైగా ఏటా దీనిపై 6 సంవత్సరాల కాలం పాటు 82.20 లక్షల వ్యయం చేయవలసి ఉంటుంది. ఇది ఇలా ఉంటే ఈ ప్రాజెక్టు ద్వారా ఉత్పత్తి అయ్యే బొగ్గు వాయువును నగరంలోని ఇళ్లకు ఇంధన వాయువుగా సప్లయి చేస్తూంటే లేక ఈ కృత్రిమ వాయువును అమ్మాలనుకుంటే తయారీకి వాడుతూనే కూడా ఎన్నడూ వివరించటం జరగలేదని నిపుణుల సంఘం వారు విమర్శించారు.

పైగా ఇట్టి నిర్ణయం తీసుకోవడానికి ముందు ధన్‌బాద్‌లో ఇట్టి కేంద్రం పెద్దదిగా ఉన్న విషయంకూడా ప్రాంతీయ పరిశోధనా కేంద్రంవారు గుర్తించలేదు అని వారు విమర్శించారు. దీనిపై ఇంతవరకు 72 లక్షల రూపాయలు వ్యయం జరిగింది. ఇది జరుగకుండా చేసుకోవచ్చును. పైగా ఈ ప్రాజెక్టును సవ్యంగా పరిశీలన సైతం జరుగలేదు, అని నిపుణుల సంఘం అన్నారు.

పరంగల్ జిల్లాలో ఉద్యోగాలు

కలెక్టరు శ్రీ దొరైస్వామి వివరణ

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 5: 125 లోయర్ డివిజన్ గుమాస్తా పదవులు ఖాళీగా తాము నిర్వహించిన మౌఖిక పరీక్షలో 173 మంది నెగ్గారని వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ పి. కె. దొరైస్వామి చెప్పారు.

వారిలో 37 మంది షెడ్యూలు కులాల వారు (ఒక స్త్రీ సహా) ఉన్నారు. ముగ్గురు (ఒక స్త్రీ సహా) షెడ్యూల్డ్ తెగలవారు ఉన్నారు.

పైన పేర్కొన్న పదవులకు వచ్చిన 48 ఖాళీలకు పరీక్ష జరుపగా 51 మంది (ముగ్గురు స్త్రీలతో సహా) అర్హులుగా వున్నారు. వారిలో షెడ్యూలు కులం అభ్యర్థి ఒకరు ఉన్నారు. 5 ఎస్. టి. స్థానాలకు ముగ్గురు పరీక్షకు హాజరైనారు. అందర అర్హతలుగల వారుగా ఉన్నారు. వారి యోగ్యత క్రమానుసారంగా కేటాయింపు జరుగుతుంది. ఒక సంవత్సరం యీ జాబితాను ఉంచుతారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ.7.00 మ.1.50, సా. 7.00. ఆంగ్లంలో వార్తలు ఉ. 6.40, 8.15 మ. 1.30, సా. 6. రా. 9.00 10.30

గురువారం, ఆగస్టు 7

హైదరాబాద్ ఎ

405.4 మీటర్లు

ఉ:—6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పాటము 7.45 వాద్యసంగీతం 8.30 విజయవాడ వార్త.

మ:—11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 నందుల శ్రీరామమూర్తి 1.40 చిత్రసీమ.

సా:—6.05 ప్రాంతీయవార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 బాలమోర్ 7.15 పురాణకాలక్షేపం 7.30 లలితసంగీతం 8.00 మీరుకోరిన పాటలు 8.45 జానపద గీతాలు 9.15 వాద్యసంగీతం 10.00 నందుల శ్రీరామమూర్తి 10.35 జనగణమన

హైదరాబాద్ బి

కడప: 333.3 మీటర్లు
విశాఖపట్నం: 322.6 మీటర్లు
సా: 5.55 నుండి రా: 10.35 వరకు

217.4 మీటర్లు

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుగంధ సంగీత్ 7.00 వరోద్.

మ:—2.00 శాస్త్రీయసంగీత్ 2.20 శాస్త్రీయసంగీత్ 2.50 సుగంధసంగీత్.

రా: 8.00 సుబద్ధ సంగీత్ 8.25 వాద్య సంగీత్ 9.00 చిత్రవచనే 10.00 కయాల్ 10.30 జనగణమన.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ:— 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృతపాటం 7.45 సుబద్ధ సంగీత్ 8.30 నాదస్వరం.

మ: —11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 పంచిరాజు సత్యనారాయణమూర్తి 1.40 పదిపంటలు

సా: —5.30 నాదస్వరం 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 గ్రామలక్ష్మి 6.25 వ్యవసాయదారులకు 6.30 చిత్రతరంగిణి 7.15 పంటసీమలు 7.45 లలితసంగీతం 8.25 టాగూర్ రచనలు 9.15 లలితసంగీతం 10.00 పంచిరాజ సత్యనారాయణమూర్తి 10.35 జ

నెలరోజుల్లో నక్సలైట్ల అణచివేత

రాష్ట్రహోంమంత్రి బలగం ప్రకటన

విశాఖపట్నం, ఆగస్టు 5: ఒక నెల రోజులలో నక్సలైట్ల కార్యకలాపాలను ప్రభుత్వం అణచి వేయగలదని రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ వెంగళరావు నిన్నటిరోజు ప్రకటించారు.

శ్రీ వెంగళరావు విలేకరులతో ప్రసంగిస్తూ ఏజెన్సీ ప్రాంతంలోని శాంతికాముక ప్రజలకుశాంతి, భద్రతను తేకూర్చటానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నదని స్పష్టం చేశారు.

తెలంగాణా ఉద్యమాన్ని అసలుగా తీసుకుని సమాజ వ్యతిరేక శక్తులు రాష్ట్రంలో అరాజకాన్ని రెచ్చగొట్టాలని ప్రయత్నిస్తున్నట్లు మంత్రి అన్నారు. ఇటువంటి శక్తులను ప్రభుత్వం ఇనుప బూట్లతో అణచి వేస్తుందని మంత్రి హెచ్చరించారు. దేవర్జన్య పద్ధతులకు దిగవలదని తెలంగాణా ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

పశ్చిమబెంగాల్ కాపు సభపై పోలీసులు దాడిపై అభిప్రాయం తెలుపమని ప్రశ్నించగా యిటువంటి క్రమశిక్షణా రాహిత్యాన్ని మొదట్లోనే తుంచివేయాలని శ్రీ వెంగళరావు అన్నారు.

—:o:—

పరదల్లో ఏడుగురు మృతి

భారీస్థాయి తీవ్రపరిస్థితి

భువనేశ్వర్, ఆగస్టు 5: గంజాం జిల్లాలో వరదలవలన ఏడుగురు మరణించినట్లు నిన్న వార్తలు అందాయి. వీరిలో ఇద్దరు అన్కిలోను, అయిదుగురు భంజనగర్‌లోనూ మరణించారట.

పూరీజిల్లాలో వరదలకు 40 గ్రామాలను ముంచివేసినట్లు కూడా వార్తలు అందినవి. కలహాండీలో టెలోనదిలో వరదలవలన మరో 110 కుటుంబాలు నిరాశ్రయులైనారు.

బోట్ వద్ద నిర్మాణ దశ నీటిమట్టం క్రమక్రమంగా పెరుగుతున్నది. నిన్న రాత్రి 8.30 గంటలకు ఇరవై ఎనిమిది స్థర అడుగులు ఉన్నది.

వివిధ ప్రాంతాలలో వర్షాలు కురవటం చేత అర్పన్ నదిలో పెద్ద ఎత్తున వరదలు వచ్చినట్లు వార్తలు అందినవి.

పశ్చిమదేశానికి, దాని ఉపనదులకు వరదలు రావటంతో బరోడా జిల్లాలో తీవ్ర పరిస్థితి ఏర్పడింది.

—:o:—

పింఛన్‌ల హెచ్చింపు సాధ్యంకాదు

లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ప్రభుత్వం పింఛన్ దారులకు యింకొంత సహాయం చేయటం కాని, వారి పింఛన్ మొత్తాన్ని ఎక్కువ చేయటం కాని జరుగదని, ఆర్థిక వనరుల లోటువల్ల తప్పితే అవకాశం లేదనితేల్చివేయబడింది.

ఈనాడు యాభై నాలుగు లోక్‌సభలో ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ దేశాయ్ ప్రకటించారు.

పింఛన్ దారుల విన్నపాలను పరిశీలించి కమిటీ చేసిన సూచనలను అన్నిటినీ అంగీకరించజాలమని, అయితే వారు సూచించిన విధంగానే పింఛన్‌ల చెల్లింపు విషయంలో నియమాలను యింకా సూక్ష్మీకరించటం జరిగిందని, చెల్లింపులలో పొరబాటు జరుగకుండా చూస్తామని మంత్రి హామీ యిచ్చారు. నుని పోర్టర్ల భర్తులు ప్రభుత్వమే భరించి పింఛన్ దారులకు సైకం పంపటంకూడా సాధ్యం కాని పనియని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం

వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 5: రాష్ట్రపతి పదవికి జరుగుతున్న ఎన్నికలో శ్రీ సంజీవ రెడ్డికి వోటు చేయవలసినదిగా కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులకు, ప్రధాని, కాంగ్రెసు అధ్యక్షుడు విన్న విజ్ఞప్తి చేయనున్నారు. అయితే లోక్‌సభ నిన్న ప్రారంభమయే వరకు సమావేశంలో ఉండడంలో పార్లమెంటరీ పార్టీ అనుకున్న ప్రకారం సమావేశం జరగకపోయింది. ఈ సమావేశం బుధవారంనాటికి వాయిదాపడింది. నేడు ఏర్పాటుచేద్దామనుకున్నారు కాని పార్లమెంటరీ బోర్డు నేడు సమావేశం అవుతున్నందువల్ల ఈ ఒత్తిడ్నాన్ని విరమించుకున్నారు. బుధవారం సమావేశంలో ప్రధాని తన విజ్ఞప్తిని చేయగలరని భావిస్తున్నారు.

గిరికి అకాలీదళ్ మద్దతు

చండీగఢ్, ఆగస్టు 5: రాష్ట్రపతి నిన్న ఆరోజు శ్రీ వి.వి. గిరిని బలపరచాలని అకాలీదళ్ పార్టీవర్గం నిన్న సాయంకాలం ఏకగ్రీవంగా నిర్ణయించింది.

తాపసారాతాగి ఆరుగురి మృతి

అహ్మదాబాద్, ఆగస్టు 5: విత్తనాలే గనం తాపసారాను లాగినందున నిన్న మరణించారు. వీరిలో అయిదుగురు ఆసుపత్రిలో మరణించారు.

హాకీ స్టాన్‌లో 8 మంది మంత్రుల నియామకం

నాన్కింగ్, ఆగస్టు 5: నిన్న పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ యూనాఖాన్ 8 మంది సభ్యులతో మంత్రి మండలిని ఏర్పాటు చేశారు గనక అతి ముఖ్యమైన విదేశాంగశాఖ రక్షణ శాఖ ప్రణాళిక శాఖను తమకే ఉంచుకొన్నారు.

మంత్రులలో పేర్కొ ప్రముఖులను కూడా చేర్చారు. పరిపాలన—ప్రతిపక్షిక నిస్సహాయం కావాలనే ఉద్దేశంలోనే ఈ నిర్ణయం జరిగింది అని అయన ప్రకటించారు.

నిన్న ప్రసారమైన కారణం తీసుకున్న మంత్రులలో నలుగురు తూర్పు పాకిస్తాన్‌కు చెందినవారు. వారిలో డా. ఎ.ఎం. మాలిక్ ఆరోగ్య కార్మిక శాఖల మంత్రిగా నియమితులైనారు. పరిశ్రమల మంత్రిగా శ్రీ పాహీజద్దీన్ నియమితులైనారు. వాణిజ్యమంత్రిగా శ్రీ ఆహసానుల్- నియమితులైనారు.

తూర్పు పాకిస్తాన్‌లో మంత్రి శ్రీ షంశాల్‌పాక్ విద్యాశాఖ లోగడ రాజసాహి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్. తతిమ్మా వారంతా పశ్చిమ పాకిస్తానీయులు. సమాచార ప్రచార శాఖకు మంత్రిగా మేజర్ జనరల్ షేదర్‌ఆర్‌ఖాన్ నియమితులైనారు. హోంశాఖ కాశ్మీర్ వ్యవహారాలు కలిసి సర్దార్ అబ్దుల్ రషీద్‌కు అప్పగించడం జరిగింది. ఆర్థిక శాఖను శ్రీ ముజాఫర్ ఆలీ బజాలాబుష్ నిర్వహిస్తారు. అయితే ఇకముందుకూడా ముగ్గురు పైనిశాఖలను పరిపాలన మండలి ఆధిపత్యం కొనసాగుతూనే ఉంటుంది అని శ్రీ యూహ్యాఖాన్ ప్రకటించారు. ఈ కొత్త మంత్రులు వచ్చే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేయరనికూడా ఆయన ప్రకటించారు.

—:o:—

ఉపాధ్యాయ పోస్టు దర్యాప్తుపై

కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5: జనసంఘ నాయకుడు దీనదయాల్ ఉపాధ్యాయ హత్య గురించి దర్యాప్తు చేయడానికి ఒక సంస్థాన్ని నియమించాలని భారత ప్రభుత్వం నిర్ణయించినట్లు ఇక్కడ తెలియవచ్చింది. ప్రభుత్వ నిర్ణయం గురించి నేడు లోక్‌సభలో ఒక ప్రకటన జరుగగలదని కూడా తెలిసింది.

దర్యాప్తు సంఘం చేత దర్యాప్తు చేయించాలని కోరుతూ జనసంఘం అధ్యక్షుడు శ్రీ వాజపాయీ నిన్న ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో సమావేశమైనప్పుడు అభ్యర్థించారు. అప్పుడు ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రధాని తెలియజేసినట్లు చెప్పబడుతోంది.

కేరళలో ముస్లింలీగ్ మార్క్సిస్టుల ఒప్పందం

త్రివేండ్రం, ఆగస్టు 5: కేరళ యునైటెడ్‌ఫ్రంట్‌లో మార్క్సిస్టులు, ముస్లిం లీగ్‌ల వర్గాల్లో ఒక ఒప్పందం కుదిరినందున ఫ్రంట్‌లోపల్పడిన క్లిష్టస్థితి తొలగిపోయిన సూచనలు కనబడుతున్నాయి.

ఇరు పక్షాల మధ్య నిన్న జరిగిన చర్చలలో ముఖ్యంగా మూడు అంశాలపై ఒప్పందం కుదిరింది.

బహిరంగంగా ఒకరిపై మరొకరు చేస్తున్న ఆరోపణలపై పరిశీలన జరపటానికి సబ్‌కమిటీ వేయటానికి నిర్ణయించారు. నిన్న జరిగిన సమావేశంలో మార్క్సిస్టు ముఖ్య మంత్రి శ్రీ నంబూద్రిపాడ్ ముస్లిం లీగ్ ముఖ్యులద్యక్షుడు శ్రీ తెంగార్ నిర్ణయించారు. ఈ సంఘంవారు రోజులలో నిర్ణయించవలసిన పార్టీగాని వ్యక్తులుగాని బహిరంగ క్షమాపణ చెప్పుకోవలసివారు నిర్ణయించారు.

శ్రీశ్రీ. ఎం.ఎస్. నంబూద్రిపాడ్ నాయకత్వంలోగల యునైటెడ్‌ఫ్రంట్ మంత్రి వర్గం పై కేరళ రిక్షాకూలీలు కాంగ్రెస్ నాయకుడు ప్రతిపాదించిన అవిశ్వాస తీర్మానాన్ని బుధవారంనాడు కేరళ శాసన సభలో పరిశీలన తీసుకొంటారు.

కేరళ మార్క్సిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ పి. గోపాల్ నిన్న పి.టి.ఐ. విలేకరితో యిటీల మార్క్సిస్టులు యునైటెడ్ ఫ్రంట్‌లో నిర్మాణ ప్రతిష్టంభన తొలగిపోగలదని తాము భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

నిన్న శ్రీగోపాల్ ఫ్రంట్‌లోని యితర వారుకూడా లీగ్ నాయకులను కలుసుకుని చర్చలు జరిపారు. కొందరు ఎటువంటి మార్పు లేకుండా ఫ్రంట్ నిర్మాణం కాబోదని అయన అన్నారు.

మార్క్సిస్టుల వైఖరి మారకపోతే ఫ్రంట్ విచ్ఛిన్నం

న్యూఢిల్లీ, ఆగస్టు 5: కేరళ మిలవాడ కమ్యూనిస్టు మంత్రి శ్రీ గోవిందన్ నాయర్ నిన్నటిరోజు పత్రికలతో ప్రసంగిస్తూ కేరళలో మార్క్సిస్టులు తమ వైఖరి మార్చుకొనకపోతే ఫ్రంట్ విచ్ఛిన్నం కాకతప్పదని యిప్పటి ప్రకటించారు.

కేరళలో యితర సంఘటనలపై పార్టీ కేంద్ర నాయకత్వానికి వివరించినట్లు శ్రీ నాయర్ యిచ్చటికి వచ్చారు. సమన్వయ సంఘం నుండి లీగ్ ఉపసంహరణ వలనకలిగిన పరిస్థితి తలయెత్తినట్లు కూడా శ్రీ నాయర్ అన్నారు.

రాష్ట్రపార్టీ కార్యవర్గం మొన్న త్రివేండ్రంలో సమావేశమైనదని సమావేశంలో జరిగిన నిర్ణయాల గురించి తమకు తెలియదని అయన అన్నారు.

ఫ్రంట్‌లో హార్మోనీస్థితి ఇప్పటికి అనేక యితర పార్టీలు నిన్నటివరకూ వున్నట్లు ఆయన అన్నారు.

సభాపతి పదవికి ధిల్లాన్

ఖాదిల్కార్‌కు మంత్రి పదవి

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ లోక్‌సభలోని పలు పక్షాల నాయకులతో నిన్నటిరోజు జరిపిన చర్చల మూలంగా లోక్‌సభ సభాపతి పదవికి శ్రీ గురుదయాల్‌సింగ్ ధిల్లాన్ అభ్యర్థిత్వం సర్వదా అందరికీ ఆమోదయోగ్యంకలుగుతుందని కనిపించింది.

శ్రీ ధిల్లాన్‌కు ప్రతిపక్షాలలో అన్ని వర్గాల మద్దతు లభించినట్లయితే, అధికార కాంగ్రెసుపార్టీ అభ్యర్థిగా నిల్చుంటే ఆయన నెగ్గుకు రావడం భాయపడని తేలింది. ఎందుచేతనంటే ప్రతిపక్షాల వైఖరిలో వీక్షణం లేదు. అంగాని ప్రత్యామ్నాయమైన పేరును సూచించే స్థితిలోకూడా అని లేదు.

ఉపసభాపతి శ్రీ ఖాదిల్కార్‌ను సభాపతి చేయాలని ఒక్క కమ్యూనిస్టు పార్టీ మాత్రం సూచించింది. అయితే శ్రీ ధిల్లాన్ కాంగ్రెస్ అభ్యర్థిగా నిల్చుంటే అయనకే తాము బలపరుతామని కమ్యూనిస్టు నాయకులు ప్రధానితో తెలిపారు.

శ్రీ ఖాదిల్కార్‌ను సభాపతి చేయడానికి కొందరు కాంగ్రెసువారుకూడా వ్యతిరేకిస్తున్నారు. అయితే శ్రీ ఖాదిల్కార్‌ను సభాపతుల్ని పదవికి ఇచ్చే అవకాశాలు వున్నట్లున్నాయి.



హైదరాబాదులో ఆగస్టు 1 నుండి పోర్టర్స్ గిల్డ్‌వారు నిర్వహించిన ఉద్యమదినాలలో రాష్ట్ర సమాచార పౌరసంబంధాల శాఖమంత్రి శ్రీ నాయుడేవరావు ప్రసంగించారు.

రూ 1 కోటితో పెద్ద చెరువుల మరమత్తులు

కృష్ణా, గుంటూరు జిల్లాలలో ప్రత్యేకపథకం అమలుకు ఏర్పాట్లు

విజయవాడ, ఆగస్టు 5: 1 కోటి రూపాయల ఖర్చుతో కృష్ణాగుంటూరు జిల్లాలలో యిటీవల తుఫానుకు వరదలగా పొంగిపారిన సుమారు 200 పెద్దచెరువులకు మళ్ళీవరద దెబ్బతినకుండా కట్టలు కట్టటానికి యిదుడు ఒక పథకం అమలులోకి వస్తోంది.

ఈ పనంతా ఒక సంవత్సరం కాలంలో పూర్తి చేసేందుకు ఒక పథకం తయారయినట్లు తెలుస్తోంది. ఇందుకు 40 లక్షం రూపాయలు ఖర్చు కేటాయింపులో శ్రీ సుబ్బరాయుడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరుగా ఒక ప్రత్యేక డివిజన్‌కూడా ఏర్పాటు చేయబడింది.

ఇటువంటి పెద్ద చెరువులు కృష్ణా జిల్లాలో 102 వున్నాయి. వీటి క్రింద 48254 యకరాలు సాగవుతున్నాయి. గుంటూరు జిల్లాలోని 51 పెద్దచెరువుల క్రింద 18,599 యకరాలు సాగవుతున్నాయి.

కృష్ణాజిల్లాలో విజయవాడ, గన్నవరం, నందిగామ, తిరువూరు నూజివీడు తాలూకాలలో యీ చెరువులున్నాయి. గుంటూరు జిల్లాలో గుంటూరు, సత్తెనపల్లి, నర్సారావుపేట, నరసరావుపేట తాలూకాలలో యీ పెద్ద చెరువులు వున్నాయి.

జిల్లా పరిషత్తు అధ్వర్యంలోవున్న ఆనకట్ట చిన్న చిన్న చెరువులకు యీ పథకం వర్తించదు.

కట్టడం తెలంగాణాకు ప్రవేశించిన యీ పెద్దచెరువులు మళ్ళీ నేడ్యానికి యీ సంవత్సరం డిసెంబరులో ఉపయోగపడేందుకు వీలుగా కొన్నింటికి అత్యవసర తక్షణ రిపేరు, రెసెషన్ చర్యలు జరిపించటం పూర్తి అయింది. ఈ విధంగా కృష్ణాజిల్లాలో 86 పెద్ద చెరువులు, గుంటూరు జిల్లాలో 18 పెద్ద చెరువులకు యీ అత్యవసర తక్షణ చర్యలు పూర్తి అయినాయి.

కొత్తగా జూలై 31 నుండి నిల్చాల్సిన యీ ప్రత్యేక డివిజన్‌కు ఒక కార్యాలయ, భవనాన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీయర్ శ్రీ టి. సుబ్బరాయుడు ఏర్పాటు చేస్తున్నారు.

ఇటీవల రెండు, మూడు రెండ్రోజులదాకనే నాగార్జునసాగర్ స్పెషల్ సర్కిల్‌కూడా యిక్కడ ఏర్పాటు చేయబడింది. కృష్ణాజిల్లాలో సాగార్జునసాగర్ కాలువల త్రవ్వకం యీ సర్కిల్ నిర్వహిస్తుంది.

—:o:—

విజయవాడలో స్త్రీ హత్య

విజయవాడ, ఆగస్టు 5: తాను ఉంచుకున్న స్త్రీ పరాయి పురుషునితో సంబంధం కలిగి వుంది అనే అనుమానంతో ఒక వ్యక్తి, ఒక స్త్రీని కత్తితో పొడిచి చంపిన సంఘటన యీరోజు యిక్కడ జరిగింది.

రైల్వేక్వార్టర్స్‌నడ్డ జరిగిన యీ సంఘటన ఫలితంగా ఆ గది అంతా రక్తమయం అయింది.

శ్రీ సి. వి. రాజగోపాలమోహన్ అనే వ్యక్తి యిక్కడ గత మూడు సంవత్సరాలుగా వుంటున్నాడు. ఆయన ఉంపుడుకత్తె గంధం సూర్యకుమారి (25 సంవత్సరాలు) ప్రసాద్ అనే మరొక పురుషునితో సంబంధం వుందని అనుమానించి ఆవేశపు యీ బీభత్సం కత్తితో పొడిచాడు. ఆమె వెంటనే చనిపోయింది. ఆమె ప్రసాద్‌లో వుండటం తాను స్వయంగా చూచానని అతను పోలీసు చేసిన అనంతరం పోలీసు అధికారులకు రిపోర్టు చేశారు.

పోలీసులు అతన్ని వెంటనే అరెస్టు చేసి, రిమాండుకు పంపారు. పట్టణ డి. ఎస్. పి. శ్రీ డి. వి. నరసింహమూర్తి ఆధ్వర్యంలో పి. పి. ఎస్. ఇన్‌స్పెక్టరు శ్రీ పి. సత్యనారాయణ, ఎస్ ఐలు పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ అబ్బులరాజు దర్యాప్తు చేస్తున్నారు.

తెలంగాణా ఎన్. జి. వో. ల ఫిర్యాదులు

పరిష్కార కృషిపై ముఖ్యమంత్రి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5: తెలంగాణా నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల ఫిర్యాదుల పరిష్కారం రెండు మూడు మాసాలలోగా ఏలై నంతవరకు పూర్తి చేయవలసిందిగా రాష్ట్ర సంఘానికి రాష్ట్రప్రభుత్వం హామీనిచ్చిందని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం పత్రికా ప్రతినిధులకు తెలియచేశారు.

గెజిటెడ్ ఉద్యోగులకు గురించి కేంద్ర సలహా సంఘం యిక్కడ జరుపవలసిన విచారణ పూర్తి అయిందని, వారి నిర్ణయాలే ఇక రావలసి వున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు.

జిల్లాలో క్రొత్తగా ఏర్పడే ఉద్యోగాలలో తెలంగాణావారిని, నియమించే విషయంలో న్యాయమూర్తి వాంచూ సంఘంవారి సిఫార్సుల మేరకు మొదటగా ముందు వ్యవహరించాల్సి వస్తుంటే ఒక నుసాయాదాను వంపమని కేంద్రప్రభుత్వాన్ని కోరమని కూడా చెప్పారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘం అధికారాలు విస్తృతంచేసే విషయం కూడా కేంద్రానికి సానామని, వారి బాబుకోసం ఎదురు చూస్తున్నామని, ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రపతిపదవికి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ నీలం సంజీవరెడ్డి భార్యయాగా నెగ్గుతారనే గాదవిశ్వాసాన్ని ముఖ్యమంత్రి వెల్లడించారు.

రుమేనియాకు రష్యా తీవ్రహెచ్చరిక

పాశ్చాత్య కూటమిలో చేరడానికి ప్రయత్నిస్తే వార్సా ఒప్పందం లదాడి తప్పదు: ఇజ్వెస్తియా వెల్లడి

పాశ్చాత్య కూటమిలో చేరతాలు కలవడానికి రుమేనియా గనుక ప్రయత్నించి ప్రయత్నం చేసినా, గత యేడాదిలో జెకోస్లోవాకియాకు ఎట్టిన 'గతి'యే, రుమేనియాకు కూడా ఎదుగలదని సోవియట్ యూనియన్ ఏరోపింగా హెచ్చరించింది.

'బాటిస్లావా సమావేశం' అనే శీర్షిక క్రింద సోవియెట్ ప్రభుత్వ పత్రిక 'ఇజ్వెస్తియా'లో నిన్న ప్రచురించబడిన వ్యాసంలో పై విధంగా హెచ్చరింపబడింది. 'వార్సా సంధి రాజ్యాల నాయకులు బ్రాటిస్లావాలో గత ఏడాది ఆగస్టు మూడవ తేదీన సమావేశమై చర్చలు జరిపారు. ఈ సమావేశం వార్షికోత్సవం సందర్భంగా 'ఇజ్వెస్తియా' పత్రిక పై వ్యాసాన్ని ప్రచురించింది.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం సోషలిస్టు రాజ్యాలుగా మారిన ఐరోపా దేశాలు సోషలిస్టు వ్యవస్థను ఎన్నటికీ విడనాడబోవని, సోషలిస్టు శిబిరంనుంచి ఏదో ఒక దేశాన్ని బయటకు లాగాలని అమెరికా సామ్రాజ్యవాదులు ఇప్పటికీ ప్రయత్నిస్తున్నారని, వీరి ప్రయత్నాలు భగ్నం కాకతప్పదని 'ఇజ్వెస్తియా' పేర్కొన్నది.

చెకోస్లావాకియాలో 'సోషలిస్టు వ్యతిరేక, పితవాద—అవకాశవాద శక్తులు క్రిందటి యేడాదిలో ఏ విధంగా అణచివేయబడ్డాయో గుర్తుంచుకొనాలని ఈ పత్రిక రుమేనియా, అమెరికాలను హెచ్చరించింది.

పట్టణాలలో ఆస్తుల పరిమితి

(10 వ పేజీ తరువాయి)

ప్రభుత్వ సహాయం ఉండబోదని అని అడిగారు.

శ్రీమతి గాంధి బదాబిస్తూ, ఈ సమస్యకు అత్యంత ప్రధానమైన భూసంస్కరణలకు తామెంతో ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అయితే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించిన విషయమన్నారు. పరిస్థితిని పరిశీలించి, తగు చర్యలను శీఘ్రంగా తీసుకోవలసిందిగా కోరుతూ ముఖ్యమంత్రులకు లేఖ వ్రాశామన్నారు.

శ్రీ జి. మురహరి మాట్లాడుతూ, సమానత్వాన్ని సాధించడానికిగాను ఖర్చుపై పరిమితిని విధించదలిచారా అని ప్రశ్నించారు. శ్రీమతి గాంధి బదాబిస్తూ, సమానత్వాన్ని సాధించడానికి ప్రభుత్వ కార్యక్రమాల లక్ష్యమన్నారు. దీనిని ఒక్కరోజులో సాధించలేమన్నారు. ప్రపంచంలో అత్యధిక పన్ను విధించిన దేశాలలో భారతదేశం ఒకటనీ, పన్నులు ఎగవేతనిలో ధానికి ప్రభుత్వం చర్యలను తీసుకొంటున్నదనీ, కాని అధికోత్పత్తి, సమాన పంపిణీల ద్వారా మాత్రమే సమానత్వాన్ని సాధించగలమన్నారు.

విద్యార్థి నాయకుడు ధర్మారెడ్డి నిర్బంధం

హైదరాబాద్, ఆగస్టు 5: తెలంగాణా విద్యార్థి నాయకుడు ధర్మారెడ్డిని (సెనెంట్ డిటెన్షన్ చట్టం క్రింద నేటి వేకువ అరెస్టు చేసి విశాఖపట్నం జైలుకు పంపారని పోలీసు అధికారులు తెలియజేస్తున్నారు

ప్రత్యర్థులకు గిరి సవాల్!

మద్రాసు, ఆగస్టు 5: తాము సిద్ధులమని చెప్పేవారు తమ మిస్టిక్ మార్గం చవి చూడాలని, రాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్న మాజీ తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నిన్న ఇక్కడ తమ పిడికిలి రుళిపిస్తూ ప్రత్యర్థులను సవాలు చేశారు.

తమ తత్త్వ సామర్థ్యాలను గురించిన సందేహాలను పారద్రోలేందుకే తాము దేశమంతటా పర్యటిస్తున్నామని అయన నిన్న ఇక్కడ విలేకరుల సమావేశంలో చెప్పారు.

తాము కాంగ్రెసునుంచి విడిపోయినట్లు ప్రచారం చేస్తున్నారు 'అసత్య ప్రచారకులని' తాము గత 13 సంవత్సరాలుగా కాంగ్రెసులో లేనేలేమని అయన అన్నారు

గాంధేయ సిద్ధాంతాలను అనుసరించడానికి ప్రయత్నిస్తూ, సామాన్య మానవుల కోసం కృషి చేస్తున్నామని, జీవితాంతం అలాగే చేస్తామని అయన తన్నుం చేశారు. (యు.ఎన్.ఐ)

—:o:—

రంగాతో నిజలింగప్ప చర్చ

న్యూఢిల్లీ, ఆగస్టు 5 కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నిన్న రాత్రి స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ ఎన్. జి. రంగాతో 40 నిముషాలపాటు సమావేశం జరిపారు.

భారత-అమెరికా విద్యా సంస్థ ఏర్పాటు చేసే సమస్య

ప్రభుత్వం దేశప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటుందని ప్రధాన మంత్రి హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 5. భారత—అమెరికా విద్యాసంస్థను ఏర్పాటు చేసే విషయమై అమెరికా ప్రభుత్వంతో చర్చలు జరిపే సమయంలో ప్రభుత్వం దేశప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుంటుందని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోక్‌సభలో చెప్పారు.

అయితే అధ్యక్షుడు శ్రీ నిక్సన్ న్యూఢిల్లీ వచ్చినప్పుడు ఈ విషయం చర్చించలేదని ఆమె స్పష్టం చేశారు.

శ్రీ ఆర్.కె. అమిన్, శ్రీ చంద్రజిత్ యాదవ్‌సహా పలువురు సభ్యులు పి. ఎల్. 480 నిధుల వినియోగంపై కలిగే ప్రభావ ప్రభావాలపట్ల ఆందోళన వ్యక్తం చేశారు.

అర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ పి.సి. సేఠి అందుకు సమాధానమిస్తూ, పి. ఎల్. 480 నిధుల వినియోగం ఎక్కువ ప్రభుత్వం అమెరికా అధికారులతో ఎప్పటికప్పుడు చర్చలు జరుపుతున్నదనీ, దానివల్ల మన ఆర్థికవ్యవస్థపై ప్రభావం పడకుండా చూచేందుకు ప్రయత్నిస్తున్నామనీ అన్నారు.

గ్రామీణ విద్యుదీకరణకు రు 10.5 కోట్లు ఖర్చు చేయడం జరుగుతోందనీ, గ్రామీణ విద్యుదీకరణ సంస్థ సమీపానికి రపాయనికి ఎరువుల పరిశ్రమ సంస్థ గౌతమీ ఏర్పాటు చేయడానికి రు 20 కోట్లు ఖర్చు చేయాలని నిర్ణయించడం జరిగిందనీ కూడా ఆయన చెప్పారు.

గ్రామీణ విద్యుదీకరణ సంస్థ నిర్వహణలో అమెరికా ప్రమేయం ఉందనని శ్రీమతి గాంధి సభవారికి చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు వింగు)

నాగార్జునసాగర్ డాము

టెండరు నోటీసు నెం. 133/P&D/R.C/69 70/Dt. 31 69

ఈ దిగువ సూచించిన యంత్రాలకు లేదా పరికరాలకు spare parts సరఫరాచేయుటకు సల్లు టెండర్లు దిగువ సవరణతో వారునిచే ది 12—9—69 సాయంకాలము గం. 4 వరకు తీసుకొనబడి అదేరోజున సాయంకాలము గం. 4—15 ని.లకు టెండరుదారుల ఎదుట గాని లేకవారి అనుమతిపొందిన ప్రతినిధుల ఎదుటగాని తెరువబడును. సదరు పరిభ గములకు వలయు టెండరు షెడ్యూలు ఫారము తదితర దాఖ్యపెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, స్టోర్సు డివిజను, నాగార్జునసాగర్ డాము, విజయవుర్నార్, నల్గొండజిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయము నుండి ఈ దిగువ సూచించినతేదీలలో అందుకు కావలసిన సొమ్ముతో ప్రతిభాగమునకు వేరువేరుగా మనియార్డరుద్వారానే, స్వయముగానగాని, వారిఅధికారము పొందినవ్యక్తి ద్వారాగాని పనిదినములో సగదురుగావెళ్లి, పొందవచ్చును. దిగువనదరించబడిన తారీఖులలోపలకావలసిన ధరావతుసొమ్ముతో నిర్ణీత షెడ్యూలు ఫారములలో ఈ దిగువ ఆఫీసులోచేర్చ దరఖాస్తులు నిరాకరింపబడును.

1	2	3	4	5	6	7	8	9	10
క్ర సం.	యంత్రము తాలూకు విడిభాగములు	సమూన (Make)	మోడల్	యంత్రము యొక్క క్ర. సం	యంత్రము నిలువలు	టెండరు షెడ్యూల్ ఖరీదు	టెండరు తీసుకొనుటకు తరుచుటకు ఆఖరు తేది	టెండరు షెడ్యూలు ప్రకటించు తేదీలు	ధరావతు సొమ్ము
1	P&H నిలువు	P&H	955—A	—	కిటరు పిల్లరు 337 ఇంజనులో సహా	రూ.పై. 5—16	12. 9. 69	11.8.69 నుండి 11.9.69 ఆఫీసువేళలో	రూ. 8,300
2	HD16 ట్రాక్టరు	జర్మన్ డాంగ్	HD16 AC	AC 24[illegible]	—	5—16	—డిటో—	—డిటో—	3,150
3	యుమ్‌కో లోడర్	యుమ్‌కో	120	1) VA 2505 2) VA 881	G.M యుంజనులతోసహా	5—16	—డిటో—	—డిటో—	15,750
4	కేటరు పిల్లరు D6 ట్రాక్టరు	కేటరు పిల్లరు	8U నుండి D6	1) 9687 2) 9688	కేటరు పిల్లరు యుంజనులతోసహా	5—16	—డిటో—	—డిటో—	1,600
5	కేటరు పిల్లరు D7 ట్రాక్టరు	కేటరు పిల్లరు	4T నుండి D7	4T 3891	కేటరు పిల్లరు యుంజనులతోసహా	5—16	—డిటో—	—డిటో—	450

(సం. వి. శేషాచార్,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు.
స్టోర్సు డివిజను, ఇర్వరవిజయపురం)



గంటల పంచాంగం

శ్రీ విశ్వావసు నామ సం నిజాడ బ నవమి 1969 సం. ఆగస్టు 6 బుధవారము నవమి రా 9 14 కృత్తిక. రా 12 7. వర్జ్యం సా 11.00మొదలు 12 45 వరకు

1969 సం ఆగస్టు 7 గురువారం సూర్యోదయము రా. 11 15, రాహుకాలము: రా 2.45, వర్జ్యం: సా. 5 32 మొదలు 7.38 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవరి యుపకారియము ఈ మనంబునకును రా
రొరులకు నవి సేయకునికి
పరమాణువును పరమధర్మ విధముల కెల్లన్
(మహాభారతము)

శ్రీ విశ్వావసు నం. నిజాషాఢ బ. నవమి బుధవారం

కమ్యూనిస్టులు: కాంగ్రెసు

— ..:.—

కాంగ్రెసు పార్టీ తన ఇంటిని తాను చక్కదిద్దు కోవలసిన సమయం అన్నమైంది. మరి ఆ ఇంటిని ఎట్లా చక్కబెట్టుకోవడం అన్నది వారు ఆలోచించుకోవలసిన విషయం. కాని ఇప్పుడు ఒకటి రెండు విషయాలు మాత్రం చెప్పవలసి ఉంది. కాంగ్రెసుపార్టి తోందరపడి ప్రజల యొక్క ఆదేశాన్ని పొందనిదే ప్రధానమైన కార్యక్రమాలనుఅమలు జరప కూడదు ప్రజల ఆదేశం అన్నది ఎన్నికలు జరిగినప్పుడు లభిస్తుంది. చిలకార్యక్రమాల విషయంలో అయితే పెద్ద ఇబ్బంది లేదు గాని, ప్రధానమైన కార్యక్రమాల విషయంలో పార్టీ ఆమోదం, మంత్రిమండలి ఆమోదం ఉన్నాయి గనుక, అమలు పరుస్తున్నాము అంటే చెల్లదు అది ప్రజాస్వామ్య పద్ధతి గూడా కాదు.

అందువల్లనే కాంగ్రెసులో లుకలుకలు అధికం అవుతున్నాయి. కాంగ్రెసులో అభ్యుదయ కాముకులు అనుకొంటున్న ఒక వర్గం, ఇంకొక వర్గాన్ని, ఇతర పార్టీలు కాంగ్రెసు పార్టీని విమర్శించిన దానికన్నా ఘోరంగా విమర్శించడం జరుగుతున్నది. కమ్యూనిస్టులు, ఇంకా ఇతరులు ఈ పరిస్థితిని అంతా తీసుకొని, తామే కాంగ్రెసులో అభ్యుదయ వర్గం అనుకొంటున్న వర్గాన్ని పడిపిస్తున్నట్లు, అభ్యుదయ వర్గాన్ని కాంగ్రెసులో ఇంకో వర్గం కుట్రచేసి అధికారంలోంచి తొలగించిందనీ ప్రయత్నం చేస్తున్నట్లు ప్రజలంతా ఆ కుట్రను ఎదుర్కొనవలసి ఉన్నట్లు ప్రచారాలు గూడా సాగిస్తున్నారు.

ఇక్కడ విచిత్రం ఏమంటే, కమ్యూనిస్టులు కాంగ్రెసులో "కుట్రల పరంగిత మాట్లాడ్డం కాంగ్రెసు ప్రజాస్వామ్య పద్ధతి గనుక, ఈ "కుట్ర" మొదలైన పరిణామాలకు ఆ పార్టీ కొంత దూరమైనటువంటి దేనని అంగీకరించాలి. కాని కమ్యూనిస్టుల పరిణామాలలో "కుట్ర" "ప్రజలు" "అభివృద్ధి విరోధకులు" "ప్రజావిరోధులు" మొదలైన పరిణామ ప్రచురంగా వస్తూ ఉంటుంది. ఆ బాణంతో ఇప్పుడు కాంగ్రెసులో ఒక వర్గాన్ని తాము నిలబెడుతున్నంతగా కమ్యూనిస్టులు వ్యవహారమైన అనుమానాలు పెరిగితే తాయేగాని తరగవు మరి ఆమె ఈ ప్రసంగం ఎందుకు చేసినట్లు అని ఎవరన్నా అడిగితే, అందుకు సమాధానం కనిపించదు. ఆఖరికి కాంగ్రెసుపార్టి రాష్ట్రస్థాయి సదస్సు అధ్యక్షులుగా నిర్ణయించిన వ్యక్తిపై కొందరు కమ్యూనిస్టులు విమర్శలు చేస్తూ ఉన్నా పార్టీ నాయకులు మౌనం వహించి ఉండటంలో అర్థం ఏమిటో? అది నాయకత్వ లక్షణమా? లేక మరి ఏమన్నా నాకి

శ్రీమతి గాంధీ అన్నట్లు కాంగ్రెసుకు ఏది ముఖ్యమో నిర్ణయించుకోవలసిన సమయం అన్నమైంది పార్టీలో ప్రజాస్వామ్య ధోరణి లోపించకుండా, ప్రజల ఆదేశం రాకుండా ఏనులు జరగడం అనే ఎద్దాని విస్మరించకుండా కాంగ్రెసు నాయకులు తమ పార్టీ నాయకత్వాన్ని పెక్కిదిద్దుకోవలసి ఉంది

—:o:—

పార్లమెంట్ సభ్యులకు మరో సౌకర్యం

ఒక కుటుంబ సభ్యునికి ఉచిత ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 5. పార్లమెంటు సభ్యుల రైల్వే ప్రయాణాలు సంబంధించి మరో సౌకర్యాన్ని కలగ చేయాలని కేంద్రమంత్రివర్గ ఆంతరంగిక వ్యవహారాల సంఘం నిర్ణయించింది. దీని ప్రకారం పార్లమెంటు సభ్యుడు తన తోడు రైల్వే మొదటి తరగతిలో తన కుటుంబంలోని ఒక సభ్యుని ఛార్జీ లేకుండా తీసుకు వెళ్లవచ్చు. సెకండ్ క్లాసులో ప్రయాణ చేయదలిచిన ఎడల మొదటి తరగతి సెకండ్ కండిషన్‌లో ఛార్జీలో గల తేడా చెల్లించవలసి ఉంటుంది అంటే పార్లమెంటు సభ్యుడు తన తోడు కలిగిన సౌకర్యం తీసుకోవడానికి వీలౌతుంది.

శ్రీమతి గాంధీ అన్నట్లు "గుసగుసలు" ఉద్యమం తాలూకు మాటలనే కమ్యూనిస్టులు ఇంకా కొంచెం గట్టిగా "కుట్ర" అన్న పేరుతో ప్రచారం చేస్తున్నారు ఈ ప్రచారంలో వారు రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించిన విషయాలను గూడా జోడిస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థిపై వారిలో కొందరు అభాండాలు గూడా విసురుతున్నారు కాంగ్రెసు పార్టీనాయకురాలు శ్రీమతి గాంధీ తమ ప్రసంగంలో ఈ రకమైన విషయాలను జోలికి పోకుండా, కాంగ్రెసులో పోషణ లేకుండా తామే బగీరథులైనట్లు ఎవరో కొందరు కాంగ్రెసు వారు ఏదో అది నాయకత్వ లక్షణ వైపల్యానికి చిహ్నం పుట్టుతుందా లేదు, మరి ఒకటి కాదు.

శ్రీమతి గాంధీ చెబుతున్న "గుసగుసలు" ఉద్యమం తాలూకు మాటలనే కమ్యూనిస్టులు ఇంకా కొంచెం గట్టిగా "కుట్ర" అన్న పేరుతో ప్రచారం చేస్తున్నారు ఈ ప్రచారంలో వారు రాష్ట్రంలో ఎన్నికలకు సంబంధించిన విషయాలను గూడా జోడిస్తున్నారు. కాంగ్రెసు అభ్యర్థిపై వారిలో కొందరు అభాండాలు గూడా విసురుతున్నారు కాంగ్రెసు పార్టీనాయకురాలు శ్రీమతి గాంధీ తమ ప్రసంగంలో ఈ రకమైన విషయాలను జోలికి పోకుండా, కాంగ్రెసులో పోషణ లేకుండా తామే బగీరథులైనట్లు ఎవరో కొందరు కాంగ్రెసు వారు ఏదో అది నాయకత్వ లక్షణ వైపల్యానికి చిహ్నం పుట్టుతుందా లేదు, మరి ఒకటి కాదు.

అటువంటి అనుమానాలకు కొన్నిటికి సమాధానం చెప్పడానికి పార్టీ నాయకురాలు శ్రీమతి గాంధీ కొంత ప్రయత్నం చేశారు. పార్టీలో కొంత మంది నేను కమ్యూనిజంను ప్రోత్సహిస్తున్నానని అభిప్రాయపడుతున్నారు. కమ్యూనిస్టును కావాలని నేను అనుకోంటే నన్ను ఆపేవారు ఎవరూ లేరు అయితే "నేను కాంగ్రెసు వాదిని, కాంగ్రెసు కార్యక్రమాలు కావాలనే మనిషిని" అని ఆమె వివరించారు ఈ మాటలు అంటున్నప్పుడు పార్టీ నాయకురాలైన శ్రీమతి గాంధీ ఒక విషయాన్ని గ్రహించినట్లు, లేక మరచుకోంటున్నట్లుకనిపించింది. పార్టీలో "కొందరు ఏమనుకున్నా", ఆ మాట అంటున్నారంటే, అసలు అటువంటి అనుమానం పార్టీలోని ఆ కొందరికి ఎందుకు కలిగింది అన్న ప్రశ్నకు సమాధానం ఎమిటి? పార్టీలోని వారిని విమర్శించడం ఆ ప్రశ్నకు సమాధానం కాజాలదు అది నాయకత్వ లక్షణ వైపల్యానికి చిహ్నం పుట్టుతుందా లేదు, మరి ఒకటి కాదు.

అదే నాయకత్వ లక్షణ వైపల్యానికి చిహ్నం పుట్టుతుందా లేదు, మరి ఒకటి కాదు.

—:o:—



రాయలసీమలో పరిశ్రమ అభివృద్ధికి ఆటంకాలు

వ్యవసాయక, ఖనిజ, అటవీ సంపదల నుండి ఉత్పత్తి అయేనరకపు పరిమాణముతో పోల్చితే రాయలసీమలో రాష్ట్రపు లోని యితర ప్రాంతాల కంటె పారిశ్రామికాభివృద్ధికి, ఎక్కువ అవకాశాలున్నట్లు తేలుతుంది.

తిండి గింజల రోటు వుండినా యిక్కడ సాగుభూమిలో వ్యాపార పంటలసాగు 32 శాతం వుంది. మొత్తము వ్యవసాయక ఉత్పత్తిలో వ్యాపార పంటల ఉత్పత్తి 53 శాతం వుంటుంది. వీటిలో ప్రధానమైనవి వేరుశనగ, ప్రత్తి మిరప.

వ్యాపార పంటలలో రాష్ట్రములో రాయలసీమ స్థానం:

1. మిరపలో 53,6%
   ఉత్పత్తి 613120 టన్నులు
2. ప్రత్తి 65 0%
   ఉత్పత్తి 90000 టన్నుల
3. వేరుశనగ 33 6%

మూడు గింజలలో ప్రధానమైన మరు శనగ సాగు 16 లక్షల ఎకరములు ఈ పంటను హెచ్చుగా రాయలసీమలో పండించడానికి అధునిక పరికరాధనల ప్రోత్సాహము లభిస్తే వనరులు, తెగుళ్ళ నివారణోపాయాలు, సేకరణలో నిలకడైన గిట్టుబాటు ధరలు లేనందువల్ల యీ పంట ఉత్పత్తి అనేక ఎగుడు దిగుడులు గురి యగుతూ యుంది ప్రతి పరిస్థితి కూడ యిదే

ఉదాహరణకు— సారుపల సౌకర్యములున్న అనంతపూరు జిల్లాలో (80 వేల ఎకరములు వేరుశనగ సాగు).

శ్రీయుతులు గుర్రం వెంకటరెడ్డి, పోచన రామిరెడ్డి

1952—1953 నుండి 1956—1957 వరకు ఎకరాకు వేరుశనగ ఉత్పత్తి సంవత్సరాలలో:

	రాయలసీమ	గుంటూరు
వేరుశనగ	863	999
ప్రత్తి	49	69

రాష్ట్రములోని సాగాకు, పిరుకు పంటలకు సంబంధించిన పరిశ్రమలను అభివృద్ధి చేసినట్లు వేరుశనగ, ప్రత్తి పంటలను అభివృద్ధిచేస్తే, రాయలసీమలో పారిశ్రామికమైన పరకులు సరవరాకు పునాదిని యింకా దృఢతరం చేయవచ్చు అందుకు తగిన ప్రయత్నాలు ప్రారంభమే కాలేదు

తూర్పు నూనె విత్తనాల సంఘ సిఫారసు మేరకు రాయలసీమలో శాస్త్రీయ నూనె విత్తనాల పరిశోధనా కేంద్రము యింత వరకు స్థాపించ లేదు తుంగభద్ర దిగువ కాలువ క్రింద ప్రత్తిసాగు అభివృద్ధి గురించి మాటలు అప్పటికే నామమాత్రమే అటవీ సంపద

మొత్తము భూమిలో రాయలసీమ అడవులస్థిర మయిన 25శాతంకన్నా ప్రాంతంలో 19 శాతం తెలంగాణాలో 24 శాతం ఉన్నాయి. కోస్తా జిల్లాల్లో కేవలం మండి పేరుమిల్ల, తెలంగాణాలో సిరిపూర్ పేపరు ఫ్యాక్టరీ యున్నాయి కాని రాయలసీమలో రాగిపట్ట పరిశ్రమ స్థాపనకు జరిగిన కృషి పూజ్యం కడపజిల్లాలో బోధగడ్డి 30 వేల ఎకరాల్లో ఉత్పత్తి యగుతూ వుంది వెదురు కూడ లభిస్తుంది అందువల్ల అక్కడ 10 టన్నుల ఉత్పత్తి శక్తి కలిగిన కాగితపు ఫ్యాక్టరీ, 5 టన్నుల ఉత్పత్తి శక్తి కలిగిన కాగితపు పరిశ్రమ నెలకొల్పాలని.

కర్నూలుజిల్లా తూర్పు అడవులలో 444 చ. మైళ్లలో 7 వేల టన్నులు కర్నూలు పడమరి అడవులలో 173 చ. మైళ్లలో 33 వేల టన్నుల వెదురు ఉత్పత్తి యగుతూవున్నది కర్నూలుజిల్లాలోని గుండ్ల బ్రహ్మేశ్వరము, తురిమెల్ల గుండ్ల మృగేంద్ర 6 వేల టన్నుల వెదురు గుజ్జు లభిస్తుంది అందువల్ల గిద్దలూరు ప్రాంతంలో 40 చ. ఉత్పత్తి శక్తిగల కాగితపు పరిశ్రమ నెలకొల్పాలని రెక్స్ ఎకనామిక్ సర్వేసూచించింది దిగువమెట్టలో కాగితపు పరిశ్రమ నెలకొల్పాలని దిశాబ్దాలనాడే జరిగినప్రయత్నాలు ఆనాటి ఆంధ్ర రాష్ట్ర మంత్రివర్గ కాలములో శ్రీశైలములో కాగితము పరిశ్రమ నెలకొల్పాలనే సూచన గాలి ఎగిరిపోయింది

ఔషధాల కర్మాగారము

ఆయుర్వేద కళాశాల —

శ్రీశైలములో లభించే పాదరసము, గన్నేరు, ఎర్రమల, శేషాచలం మొదలగు కొండలలో విస్తారంగా లభించే ఎన మూలికలు రసాయనిక స్వభావంగల ధర్మాల్ (స్ప్రింగ్స్) నిమ్మనూనె, గడ్డి, అనంతపురం కర్నూలు జిల్లాలో లభించే కార్బైడులు మొదలైన రసాయనిక పదార్థాల తయారీకి ఉపయోగించే నాణ్యమైన సున్నపురాయి ఉపయోగించి యిక్కడ ఒక ఔషధాల కర్మాగారము ఆయుర్వేద కళాశాల నిర్మించడానికి అవకాశాలున్నాయి.

కడప, చిత్తూరు జిల్లాల్లో లభించే ఎత్తడమయిన క్వార్టజనును మొదలగు పదార్థాలనుపయోగించి పరిశ్రమల నెలకొల్పు ఎన్ని

అపార ఖనిజసంపద

భారత జియాలజికల్ డిపార్టుమెంటు వారి సర్వే పిలితంగా రాయలసీమ జిల్లాలలో ఈ క్రింది పరిమాణములో వివిధ ఖనిజాల నిలవలు వుండటమే ఆనాటి కేంద్రమంత్రి చెన్నారెడ్డి 12—8—67 న లోక్‌సభలో తెల్పినారు.

కడపజిల్లా—క్రిసో టైపు అస్బెస్టాస్ 2 5 లక్షల టన్నులు బెరైడ్సు (మొగ్గరాళ్లు) 7 2 లక్షల టన్నులు. స్టోను రేకు స్లేటులు తయారికి ఉపయోగించే (బంకమన్ను) 14 18 లక్షల టన్నులు.

ఇనుప ఖనిజము.—40 లక్షల టన్నులు. సున్నపురాయి — 97 కోట్ల టన్నులు

కర్నూలుజిల్లా — బంకమన్ను — 31 2 లక్షల టన్నులు.

ఇనుప ఖనిజము —37 14 లక్షల టన్నులు.

సున్నపు రాయి — 893 కోట్ల టన్నులు.

అనంతపురము — బంకమన్ను 0 01 లక్షల టన్నులు పైరోఫైలైట్ 0 45 లక్షల టన్నులు వున్నట్లు తెలియచేశారు

ఖనిజ సంపదలో ఎక్కువ భూగర్భ సర్వే వరిగిన ఎక్కువ ఖనిజాల ఉత్పత్తి చేసే కడపజిల్లాలను కలకత్తాలోని ఇండస్ట్రియల్ రిలేషన్స్ బ్యూరో లభ్యపర్చిన శ్రీ కె. కె. సాని 1959 లో దర్శించి జిల్లాలో పరిశ్రమల స్థాపనలో 1 వ స్థానం ఖనిజ సంపదకు 2 వ స్థానం ఆటవీ సంపదకు 3 వ స్థానం వ్యవసాయోత్పత్తికి యివ్వాలన్నారు

1. సిమెంటుఫ్యాక్టరీ, 2 ప్రత్తిగింజల నూనె పరిశ్రమ 3. ముడి యినుము కరిగే కార్మాగారము 4. చైనాక్లేవాషింగుప్లాంటు 5. బేరియం రసాయనాల కార్మాగారము మున్నగునవి స్థాపించాలని చెప్పడం కూడ జరిగింది

కడప ప్రాంతంలో అపారమగు నల్లరేగడి నిధులున్నట్లు తాను భావిస్తున్నానని, యిందుకు కారణం యీ ప్రాంత మెప్పుడు సముద్ర జలాల్లో మునిగి, అగ్నిపర్వత ప్రాంతంగా యుండేదని, కాలక్రమేణా యిక్కడ యేర్పడిన వజ్రాలు కొన్ని కృష్ణా నది తీరప్రదేశాలకి కొట్టుకొనివస్తున్నట్లు తన కాన మొత్తము యీ ప్రాంతాలను అతి జాగ్రత్తగా పరిశీలించాలని వ్యవసాయ శాస్త్రవేత్త సి వి రావుగారు (హైదరాబాదు సాంకేతిక విద్యాలయం గోల్డను జూబిలీ వుత్సవ సందర్భంలో) చెప్పారు!

అనంతపురం ఎల్లారెడ్డి పల్లి పరిసరాలు ప్రాంతములో వజ్రాలు లభించే ఎంగతి జగద్విదితము కర్నూలు జిల్లాలు మరి ఎల్లప్రాంతంలో కూడ వజ్రాలు లభించే అవకాశాలున్నాయని పరిశోధకులు ఎకటించారు

స్టీమ్‌కోల్, టాల్కులిపలు 6 వేల టన్నుల దాకా ముఖ్యంగా అనంతపురం జిల్లా తాడిపత్రి తాలూకాలోను కొంత వరకు కర్నూలు జిల్లా, చిత్తూరు, జిల్లాలలోను లభించుతాయి (రెక్స్ ఎకనామిక్ సర్వే)

రాష్ట్రంలో (ఆన్‌జిస్టాసి) రాతినార ఉత్పత్తిలో 90శాతము కడపజిల్లాది

1962—63లో యీ జిల్లాలో రాతినార ఉత్పత్తి 1179 టన్నులు ఇప్పటి కంటే 103 రెట్లు అదనంగా యీ సరుకు ఉత్పత్తి కొనసాగించినప్పటికీ యీ జిల్లాలోని నిలవలు 50 సంవత్సరముల వరకూ తరగవు. (ఆధారం రెక్స్ ఎకనామిక్ సర్వే)

జైరైట్స్ ఉత్పత్తి కూడ రాయలసీమలోనే అధికం. కడప, అనంతపురం, కర్నూలు జిల్లాలలనుండి 1962—1963 సంవత్సరములో 30,200 టన్నులు యిది ఎగుమతి చేయ బడింది

ఇనుప ఖనిజం.—రాష్ట్రములోని ఉత్పత్తిలో రాయలసీమ వుత్పత్తి 2/3 వంతు అయున్నది. 1962—63 లో ఇనుపఖనిజము ఎగుమతి మొత్తము రాయలసీమ నాలుగు జిల్లాలనుండి 4 లక్షల 60 వేల టన్నులు, మున్నలురాయి, బంకమట్టి కూడ గణనీయమైన పరిమాణములో ఉత్పత్తి అగుతున్నాయి గుంటకల్లులో లైమ్‌స్టోనుతో నైతేనేమి ప్లింటు నెలకొల్పాలనే సూచన ఏనైనాంది తెలియదు.

కోలారు బంగారు గనుల శాఖలు, చిత్తూరు జిల్లాలోనికి వ్యాపించాయి. అనంతపురంలోని రామగిరి ప్రాంతంలో ఈ గనులున్నాయి.

1 పెయింట్సు 2 వార్నిషులు 3 సిరా మిక్సు 4 వ్యవసాయ పరికరాలు. 5. ఎలక్ట్రిక్ మోటార్లు, 6 ఆయిల్ యింజనుల్ స్పేర్లు 7 పంపుసెట్లు, 8 రసాయనికవస్తువులు 9 టానింగ్ అండ్ లెదరుగూడు మున్నగు పరిశ్రమలు నెలకొల్పుటకు అవకాశమున్నాయి. (ఆధారం రెక్స్ ఎకనామిక్ సర్వే)

గ్లాసు వుత్పత్తికి వుపయోగపడే క్వార్టజ్ (Qwartz) కర్నూలు అనంతపురం

జిల్లాలో లభిస్తుంది

రిఫ్రాక్టరీ పరిశ్రమలకు ఏయోగపడే మట్టి కంటం దిట్టలూరు ప్రాంతంలో విస్తారముగా వున్నందున తప్పని సరిగా పరిశోధించాలి (ఆధారం రెక్స్)

ఇనేగా 19—7—1967లో జరిగిన పరియల్ సర్వేలో ముఖ్యంగా కడప ప్రాంతంలో నాన్‌ఫెరసి (Non Ferros) లోహాలైన రాగి, తరగరము, సీసము, నిలువలు బయట పడినట్లు భూగర్భశాస్త్రశాస్త్రజ్ఞుల అభిప్రాయం.

ఆటమిక్ పవర్ స్టేషన్‌ను స్థాపించుటకు భారత ప్రభుత్వంచే నియమించ బడిన సైట్ సెలక్షను కమిటీ ఆంధ్ర ప్రాంతాన్ని మూడు సార్లు సర్వేచేసింది అందుకు సంబంధించిన స్థలము శ్రీశైలమేనని చెప్పినట్లు 7—7—1962న అప్పటి ముఖ్యమంత్రి సంజీవరెడ్డి అసెంబ్లీలో చెప్పారు. అది ఏమైనది యింతవరకు తెలియదు.

రాయలసీమలో పారిశ్రామికాభివృద్ధికి యింతటి విస్తారమైన అవకాశాలున్నప్పటికీ మూడు పంచవర్ష ప్రణాళికలుగడచిన యిక్కడ పరిశ్రమాభివృద్ధికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాల కృషి శూన్యం.

1954 నాటికి వివిధ ప్రాంతాల్లో పరిశ్రమలలో పుట్టిన కార్మికులసంఖ్య కోస్తా జిల్లాలు 123622. తెలంగాణా—40254 రాయలసీమ 15,141

చిన్నపరిశ్రమలు గూడ ప్రాంతాలవారీగా ప్రాధాన్యత చెక్కుల ద్వారా శాస్త్రీయపద్ధతిగా స్థాపించబడినవి.

పరిశ్రమలసంఖ్య (1966 మార్చినాటి కోస్తాజిల్లాలు తెలంగాణా రాయలసీమ 2092——1401——537

1956 నుండి 68—69 వరకు పరిశ్రమల స్థాపన ద్వారా ఉద్యోగావకాశాలు తెలంగాణాలో 57 శాతము కోస్తాజిల్లాలో 29 9 శాతము పెరిగితే రాయలసీమలో 2 3శాతము మాత్రమే పెరిగినది.

బెంగాల్ పోలీసుల దాడి సంఘటన

సర్వోన్నత రాష్ట్ర పభుత్వం నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 5 7వ నెల 31వ తేదీ పశ్చిమ బెంగాల్ కాంచనభిషేక, 24 పరగణాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ వ్యాపారులపైన కొందరు పోలీసులు దాడి జరిపిన సంఘటనల గురించి దర్యాప్తు జరిపించాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది

ముఖ్యమంత్రి సదాశివరావు, రాష్ట్ర ప్రభుత్వ హోమ్ ప్రధాన కార్యదర్శి అయిన ప్రఆర్ గుప్తా ఈ దర్యాప్తును నిర్వహించి, రెండు రోజులలో నివేదిక సమర్పించవలసిన నేటి సాయంకాలం ఒక అధికార ప్రకటన వెలువడింది

ఈ సంఘటనల నివారణకు సహేతుకమైన చర్యలను తీసుకున్నారా? దానిపై లండన్ బాధ్యులు ఎలాగు అన్న విషయాలను దర్యాప్తులో నిర్ధారణ చేస్తారు

—:o:—

ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థి

న్యూఢిల్లీ, ఆగస్టు 5. ఉపరాష్ట్రపతి పదవికి అభ్యర్థిని నిర్ణయించేందుకు ప్రతిపక్షాలను సంప్రదించాలని నిన్న రాజ్యసభలో స్వతంత్ర, మితవాదపక్షాలకు పార్టీలసభ్యులు కోరారు.

శ్రీ భూపేష్‌గుప్తా (సి పి.) యీ విషయాన్ని ప్రస్తావించి, ఉపరాష్ట్రపతి యీ సభకు అధ్యక్షులనీ, ప్రతిపక్షాలతోసంప్రదించి జరిపే ఆచారం 1952 నుండీ ఉన్నదనీ అన్నారు.

లయసెన్సు శ్రీ లోకనాథ్‌మిశ్రా (ఎస్) బలపరుస్తూ, యీ విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నదైతే నిర్ణయించి, ప్రతిపక్షాలతో సహకారాన్ని ఏ విధంగా ఆశిస్తారన్నారు.

1967 లో ప్రతిపక్షాలు చేసినంత సంఘటితంగా లేకపోయినప్పటికీ అప్పుడు ప్రతిపక్షాలతో సహకారాలు జరిపి ఉదారంగా వున్నాయి గుర్తు చేశారు.

శ్రీ రాజనారాయణ (ఎస్ ఎస్. పి) మాట్లాడుతూ, ప్రతిపక్షాలు తమ అభ్యర్థిపై నిశ్చయమైన అభిప్రాయానికి రావాలన్నారు. అప్పుడు ప్రభుత్వం ప్రతిపక్షాలతో సంప్రదింపులకు దిగుతుందా అప్పటికి కాలదన్నారు

లేఖలు

రాజకీయ బాధితులకు భూముల కేటాయింపు

ఆర్యా

ఛారలదేశమునకు స్వాతంత్ర్యం వచ్చి 22 సంవత్సరములైనది స్వాతంత్ర్య పోరాటములో జైలుకు వెళ్లి బాధలు అనుభవించిన రాజకీయ బాధితులకు భూములు యిస్తామని స్వాతంత్ర్యం వచ్చిన దగ్గరనుండి యిప్పటివరకు ప్రకటనలు కార్యక్రమాలు అమలు జరుపుతునే వున్నది ప్రభుత్వము కాని యింతవరకు ప్రభుత్వం వాగ్దానాలు, ప్రకటనలు పూర్తి చేయలేకపోయింది ప్రభుత్వాలు మారి ప్రస్తుత మంత్రులు, అందు ముఖ్యముగా స్పీకరు కళా వెంకట్రావుగారు రెవిన్యూ మంత్రి సంజీవయ్యగారినుండి యిప్పటివరకు మారిన రెవిన్యూమంత్రు లందరూ మంత్రి పదవి స్వీకరించిన మరుక్షణమే రాజకీయ బాధితుల పరిహార కార్యక్రమం పూర్తిచేస్తామని ప్రకటనలు చేస్తూనే వచ్చినారు కాని యింతవరకు రావలసినంత కన్నాలేగా కాలంతూనే వున్నది మొన్నటి రెవిన్యూ మంత్రిపదవి స్వీకరించిన శ్రీ నెల్లిరెడ్డి లిమ్మారెడ్డిగారు మొదటి వారిలాగానే జులై 29వ తేదీన పత్రికావారుమండే ఒక ప్రకటన చేస్తూ ప్రస్తుత సంవత్సరం ఆఖరులోగా పరిష్కారం కాకుండా వున్న అన్ని కేసులను పరిశీలించి వాటిని పూర్తిచేయటానికి వీలుగా రాష్ట్రప్రభుత్వం స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న రాజకీయ బాధితులందరికీ శీఘ్రగతిని సహాయం అందచేస్తామని తెలియచేసినారు ప్రకటన చేసినందుకు సంతోషమే కాని వెనుకటివారి మాదిరిగా సమస్యను పదిలపరిచేసుకుండా తప్పకుండా యీ సంవత్సరం ఆఖరుకు గా. శ్రీ తిమ్మారెడ్డిగారు పూర్తి చేస్తారని ఆశించుచున్నాను

రాజకీయ బాధితుల సమస్య తీర్చగలిగి సమస్యగా తయారైనది వెంటనే తీర్చి పరిష్కరించటమనా లేక యింతటితో యీ సమస్యను సమాధానపరిచి ఇకముందు ఆశతో కొట్టుమన్నట్టుగా రాజకీయ బాధితులకు చెప్పి చెప్పటం అవసరం యిప్పటికే ప్రభుత్వం రాజకీయ బాధితులను గౌరవించాలనే ఆశయంతో వారిని గౌరవించకపోగా లేనిక కష్టనష్టాలకు గురిచేసి అవమానాలపాలుచేసే పరుటలో సందేహంలేదు కార్యవాది అయిన గా శ్రీ తిమ్మారెడ్డిగారు యీ విషయం వెంటనే పరిష్కారమనే కేసు రేకుండా భూమిని సేకరించి పట్టాలు యివ్వించవలసినదిగా కోరుచున్నాను. భూమి సేకరణ సాధ్యమవని మిగిలినవారికి వాగ్దానంగా పింఛను ఏర్పాటు చేయుటగాని చేసి, రాజకీయ బాధితుల సమస్య యిక రెవిన్యూ డిపార్టుమెంటులో అపరిష్కృతంగా లేదని తెలియచెప్పగలరని ఆశించుచున్నాను (సందిగ్ధము) అదుపరిమిల్లి గౌర్యనాథరావుగారు

(ఎం. ఎల్ సి)

* * *

గుంటూరులో మార్కెటుయార్డు

ఆర్యా !

ప్రస్తుతమున్న గుంటూరు మార్కెటు యార్డు సమీపాన ప్రజల నివాసాలు పెరిగి పోవడం వల్ల ప్రజల ఆరోగ్యానికి హానికరమైనదిగా వున్నదనీ ఈ ప్రదేశాన్ని చూచినట్లయితే ఎవరికైనా తెలుస్తుంది. ఈ స్థలంలో మార్కెటుయార్డు అనుకోకుండా పోవటానికి, ప్రయత్నిస్తూ కూలి బాధితులు, కార్మికులు, రైతులు సమీపంగా, ఎరిక్షాగాని గోదాములో ఎరక్షిలేకుండా ఉండడానికి వీలవాడినియు, పట్టణములకు, పరిసరములు, లక్ష్మీపురానికు అన్నటికి అనువైనదని, అందువల్ల లక్షణ లేదనేది స్పష్టం, ఈ పై ప్రదేశములో ప్రస్తుతం ఉన్నదాన్ని ప్రజలకు గురిచేయగలదు. పొగమంచులో కూడిన వ్యవహారాల్లో దోషం చేసుకోవడం తగదు. లక్షిత స్థానం బయటు తుంది స్వాతీనక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మిథునం

వాగ్వివాదములో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణములకు కలసి వచ్చే వ్యాపారాలు యెదుటవారికి కష్టములు నష్టపోయేటట్లు చేసి మిత్ర సరుకులు, పెట్టి పరిహారం చెల్లించుకొని పోవు రైతులకు, వ్యాపారస్థులకు చక్కని సలహాలు యివ్వగలిగినదిగా వ్యవహరించవలసినదిగా ప్రార్థించుకొనుచున్నాను.

(గుంటూరు), గురువారం పాలంకి రంగారావు
ఉపాధ్యక్షులు
ఫారు వాణిజ్య సంఘము—గుంటూరు

దినఫలం

మేషం

వృత్తి వ్యాపారాలు. ఆగస్టు 6 బుధవారం— రాత్రి గం 9.14 వరకు తిథి పంచమి కాదు. తరువాత షష్ఠి. నక్షత్రం పంచిదికాదు. 7 గురువారం పంచమి

ప్రయాణాలకు. ఆగస్టు 6 బుధవారం— రాత్రి గం 9 14 వరకు తిథి పంచమి కాదు. తరువాత షష్ఠి. నక్షత్రం పంచిదికాదు. 7 గురువారం— తిథి పంచమి నక్షత్రం సామాన్యం (ఉత్సాహ యోగం పంచిదివారు)

(వర్జ్యము, దుర్ముహూర్తములు, గమనించవలెను.)

మిథునం

ఆగస్టు 6. శుక్రవారం వృత్తి వ్యాపారాల్లో మీరు క్రమశిక్షణతో సాధించగలరు. కొన్ని వ్యవహారాల్లో అతిశయం కలగడం వలన అర్థిపరంగా ఇబ్బంది కలుగుతుంది. ఎంపిక్కలం కార్యాలు చేసేప్రయత్నాలు ప్రయోజనం కలిగిస్తాయి ఉద్యోగంలో అధికారులకు మీ పనితీరు అర్థమవుతుంది. మీ తలంపు పనులు పోయే ప్రయత్నం చేయండి ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులకు సామాన్యంగా పరీక్షలకు రాయవచ్చు

6.8.1969 బుధవారం
శకం 1891 నామ సం 15

మేషం

వృత్తి వ్యాపారాలు. ఆగస్టు 6 బుధవారం— రాత్రి గం 9.14 వరకు తిథి పంచమి కాదు. తరువాత పంచమి. నక్షత్రం పంచిదికాదు. 7 గురువారం పంచమి

ప్రయాణాలకు. ఆగస్టు 6 బుధవారం— రాత్రి గం 9 14 వరకు తిథి పంచిదికాదు. తరువాత పంచమి. నక్షత్రం పంచిదికాదు. 7 గురువారం— తిథి పంచమి నక్షత్రం సామాన్యం (ఉత్సాహ యోగం పంచిదివారు)

(వర్జ్యము, దుర్ముహూర్తములు, గమనించవలెను.)

మిథునం

ఆగస్టు 6. శుక్రవారం వృత్తి వ్యాపారాల్లో మీరు క్రమశిక్షణతో సాధించగలరు. కొన్ని వ్యవహారాల్లో అతిశయం కలగడం వలన అర్థిపరంగా ఇబ్బంది కలుగుతుంది. ఎంపిక్కలం కార్యాలు చేసేప్రయత్నాలు ప్రయోజనం కలిగిస్తాయి ఉద్యోగంలో అధికారులకు మీ పనితీరు అర్థమవుతుంది. మీ తలంపు పనులు పోయే ప్రయత్నం చేయండి ఆరోగ్యం బాగానే ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులకు సామాన్యంగా పరీక్షలకు రాయవచ్చు

కర్కాటకం

అన్ని వ్యవహారాల్లో విజయాలు యేర్పడతాయి మీ తాలూకు పెద్దవారు పోయే ప్రమాదం ఉంది

ఓటు చేయడంలో సభ్యులకు స్వేచ్ఛ

వివిధ పార్టీలకు వి. వి. గిరి విజ్ఞప్తి: కుద్రాసులో కరుణానిధి ప్రభృతులతో చర్చలు

మద్రాసు, ఆగస్టు 5: రాష్ట్రపతి పదవికి జరిగే ఎన్నికలో ఎవరికి ఓటు చేయాలో ఎవరికి వారు స్వయంగా నిర్ణయించుకుని తమ ఓటు చేయాలని రాష్ట్రపతి పదవికి ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

ఈ విధంగా తనకు ఒక ఓటు వచ్చినా సంతోషిస్తానని ఆయన నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో చెప్పారు.

వివిధ పార్టీలవారు తమ సభ్యులు స్వేచ్ఛగా ఓటు చేసేందుకుఅనుమతించాలని, సభ్యులకు అలాంటి స్వేచ్ఛ ఇస్తే తాను అత్యధిక మెజారిటీ ఓట్లతో గెలుపొందగలనని ఆయన అన్నారు.

తాను రాష్ట్రపతి పదవికి పోటీ చేయడానికి కారణం పదవీ వ్యామోహంకాదని దేశానికి మరి కొంత కాలంపాటు సేవ చేయడానికి ఈ పదవిని ఒక అవకాశంగా భావిస్తున్నానని శ్రీ గిరి పేర్కొన్నారు.

కాంగ్రెసు పార్టీ తన అభ్యర్థిని నిర్ణయించడంలో అనుసరించిన పద్ధతిని ఆయన విమర్శిస్తూ జాతీయ ఏకాభిప్రాయాన్ని తీసుకొనడానికి బదులుగా అన్ని రాజకీయ పార్టీల సమావేశాన్ని ఏర్పాటు చేసి వుండవలసిందని పైగా తనను ప్రతిపాదించి బలపరచవలసిందిగా ప్రత్యేకించి ఏ ఒక పార్టీని తాను కోరలేదని ఆయన చెప్పారు.

నాకు కమ్యూనిస్టుల మద్దతు వున్నది కాబట్టి కమ్యూనిజం వైపు మొగ్గుతున్నవని కొందరు ప్రచారం చేయడం అసమాచకరం. నన్ను ఏ పార్టీ అయినా బలపరుస్తున్నదంటే విషయం ఆ పార్టీకి చెందినదే.

నాకు ఏవో దురుద్దేశాలు ఆపాదిస్తూ చిరకాల మిత్రులుగా వున్న నాయకులు కూడా ప్రచారం చేయడం నాకు చాలా బాధ కలిగిస్తున్నది. నేను యూపజ్ఞేనికం గాందేయవాదిగానే వున్నాను. ప్రజాభిమానం మూరగొన్న వలితంగానే అనేక ఉన్నత పదవులు అధిష్ఠించాను.

4133 మంది వోటర్లలో ప్రతి ఒక్కరికి నేను లేఖలు వ్రాశాను. బచ్చికంగానే వోట్లు వేయమని వారికి విజ్ఞప్తి చేశాను అని శ్రీ గిరి వివరించారు.

కరుణానిధితో గిరి చర్చలు

శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడ తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని ఆయన ఇంటివద్ద కలుసుకున్నారు. వీరి చర్చలలో డి. ఎమ్. కె. ప్రధాన కార్యదర్శి శ్రీ వి. ఆర్. నెడుంజెలియన్ కూడా పాల్గొన్నారు.

శ్రీ గిరి తమ పర్యటనలో లక్నో, పాట్నా, కలకత్తా, భువనేశ్వర్‌లకు వెళ్ళి వివిధ పక్షాల నాయకులను కలుసుకున్నారు.

సిండికేట్ పై ధర్మయుద్ధం

జలంధర్, ఆగస్టు 4: రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ వి. వి. గిరికి అనుకూలంగా ప్రచారం చేయడానికి మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా పంజాబ్‌లో పర్యటిస్తున్నారు. పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ గుర్నాంసింగ్‌ను కలుసుకున్న తర్వాత అకాలీదల్ నాయకుడు సంత్‌ఫతేసింగ్‌ను కలుసుకునేందుకు గాను నేడు అమృత్‌సర్ వెళ్ళారు. శ్రీ గిరికి అకాలీదల్ మద్దతు లభించగలదని తెలుస్తున్నది.

శ్రీ భూపేష్‌గుప్తా పత్రికలవారితో మాట్లాడుతూ ప్రధాని పదవినుంచి శ్రీమతి గాంధిని నెట్టివేసి అధికారం వశపరచుకున్న వితవాదుల ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని సిండికేట్ ప్రమాదకరమైన ఎత్తుగడలు వేస్తున్నదని. అందుచేత సిండికేట్‌కు వ్యతిరేకంగా తాముధర్మయుద్ధం ప్రారంభించామనిజనవిలేఖ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సిండికేట్ అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డి గెలవడమంటే దేశానికి చెడ్డ రోజులు వచ్చినట్లేనని ముఖ్యంగా ఈ సిండికేట్ కనాయకత్వం కాంగ్రెసేతర ప్రభుత్వాల నిట్లు కసిగా వున్నదని, సంజీవరెడ్డి ఎన్నికైతే కేంద్ర రాష్ట్ర సంబంధాలు మరింత అధ్వాన్నం కావడం తథ్యమని ఆయన అన్నారు.

పార్లమెంటు మాటను లోగోరాజగల వ్యక్తి సిండికేట్‌కు అవసరమని, కేంద్ర ప్రభుత్వ అధికారాన్ని పార్లమెంటునుంచి రాష్ట్రపతి భవన్‌కు బదిలీ చేయడానికి సిండికేట్ ప్రయత్నిస్తున్నదని ఇందుకు ప్రతిగా తాము రాజ్యాంగానికి విదేయులై, ప్రజాస్వామ్యాన్ని రక్షించగల సమర్థులైన వ్యక్తిని బలపరచడానికి కృషి చేస్తున్నామని శ్రీ భూపేష్ గుప్తా పేర్కొన్నారు.

పాయకరావుపేట, ఆగస్టు 5: ప్రముఖ చేనేత నాయకులు చేనేతఉద్యమ వ్యవస్థాపకులు శ్రీ రమాకాంతరావు మరణం విని విశాఖజిల్లా చేనేత వారు మిక్కిలి విచారం వ్యక్తపరచారు. రాజమండ్రి సహకార నూలుమిల్లుకు అధ్యక్షులుగా వుండి మిల్లు నిర్మాణము చేయించుటలో అనేక శ్రమతమాదులకోర్చినారని విశాఖజిల్లా చేనేత కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యర్రా రామారావు పేర్కొన్నారు. విశాఖపట్టం జిల్లా చేనేత కాంగ్రెసు తరపున సంతాపము తెలియజేయుచూ వారి కుటుంబమునకు సానుభూతి తెలియచేయుచున్నామ: అనిఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రెస్ కౌన్సిల్ చట్టం సవరణ బిల్లు

పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో వచ్చే సూచన

మద్రాసు, ఆగస్టు 5: ప్రెస్ కౌన్సిల్ చట్టాన్ని సవరించే ఒక బిల్లు పార్లమెంటు ప్రస్తుత సమావేశ కాలంలోనే తీసుకురావటం జరుగుతుందని ఆశిస్తున్నట్లు కేంద్రప్రభుత్వ రేడియో, సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ జి. కె. గుజ్రాల్ నిన్న ఇక్కడ చెప్పారు.

ఇటీవల జారీ చేసిన ఒక ఆర్డినెన్స్ స్థానంలో ఈ బిల్లును తీసుకురావలసి ఉంది.

చిన్న, మధ్య తరహా వార్తాపత్రికలకు, అదేతర పత్రికల సహాయం చేసేందుకు వార్తాపత్రికల పెట్టుబడి సంస్థ ఒకటి ఏర్పాటు చేయాలని ప్రెస్ కౌన్సిల్ చేసిన సిఫారుసును ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తోందని శ్రీ గుజ్రాల్ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియచేశారు. "ఇందు నిమిత్తం పార్లమెంటు వచ్చే సమావేశంలో ఒక బిల్లు తీసుకురాగలుగుతామని నేను ఆశిస్తున్నాం" అనికూడా ఆయన అన్నారు.

వార్తాపత్రికల పెట్టుబడి సంస్థ తొలుత రు. 3 కోట్ల పెట్టుబడితో ప్రారంభం కావాలనీ, అవసరమైతే దానికి పరో 3 కోట్లు లభించజేయాలనీ, ఇతర తాత్కాలిక బడ్జెట్ సేకరించేందుకుకూడా దానికి అధికారాలు ఉండాలనీ కూడా ప్రెస్ కౌన్సిల్ సూచించింది.

అయిదు సంవత్సరాలుగా పనిచేస్తూ కనీసం మూడేళ్లపాటు లాభాలు చూసిన వార్తాపత్రికలకు, ఇతర పత్రికలకు ఈ సంస్థ దీర్ఘకాలిక ఋణాలు ఇవ్వాలని కౌన్సిల్ సూచించింది. అయితే కొత్తగా వార్తాపత్రికలను ప్రారంభించడానికి ఋణాలు ఇవ్వటం పట్ల అది సుముఖత చూపలేదు.

ఈ సూచనలు, వార్తాపత్రికల పెట్టుబడి సంస్థ డైరెక్టర్ల మండలి నిష్పాక్షికతను, స్వాతంత్ర్యాన్ని కాపాడేందుకు ప్రెస్ కౌన్సిల్ చేసిన ఇతర సూచనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నవనీ, ఈ పిఫారుసులను దృష్టిలో ఉంచుకొని పథకాన్ని రూపొందించడం జరుగుతుందని ఆశిస్తున్నామనీ మంత్రి తెలియజేశారు.

ప్రెస్ కమిషన్ సూచించిన విధంగా ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాను కార్పొరేషన్‌గా మార్చే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదా అని ప్రశ్నించగా, "ఈ విషయం పరిశీలనలో ఉన్నద"ని కూడా ఆయన అన్నారు.

అమెరికా పట్లప్రపంచ ప్రజల మైత్రి

తన పర్యటన సందర్భంలో గుర్తించినట్లు వాషింగ్టన్ తిరిగి రాగానే నిక్సన్ ప్రకటన

వాషింగ్టను, ఆగస్టు 5: అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ ప్రపంచయాత్ర ముగించుకుని మొన్న రాత్రి ఇక్కడికు తిరిగివచ్చారు.

తన పర్యటన సందర్భంగా అనేక దేశాల ప్రజలను కలుసుకున్నప్పుడు హార్దిక స్వాగతం లభించినదని చెబుతూ నిక్సన్ ఇలా అన్నారు:

ఈ ప్రపంచంలో అమెరికాకు కోట్లాది మిత్రులు వున్నారు. నగరాలలో నీ వీధులలో నడుస్తున్న సామాన్య ప్రజల నేత్రాలలో కూడా అమెరికాపట్లగల మైత్రిభావాన్ని నేను చూచాను. నా యాత్ర శాంతియాత్ర. ఈ శాంతి సందేశాన్ని ప్రపంచ ప్రజలవద్దకు తీసుకువెళ్ళడానికి నేను ప్రయత్నించాను. ప్రపంచానికి శాంతి సాధించాలని అమెరికా యత్నిస్తున్నది.

తన పర్యటన మొత్తంలో రుమేనియా యాత్ర అద్భుతంగా వున్నదని, బుఖారెస్ట్ నగరంలో లక్షలాది ప్రజలు బయటకు వచ్చి అమెరికాపట్లగల తమ మైత్రిభావాన్ని వెల్లడించారని, దీన్నిబట్టి రాజకీయ సిద్ధాంతంలో గల విభేదాలు ప్రపంచ ప్రజలను శాశ్వతంగా విభజించి వుంచలేవని వెల్లడవుతున్న దన్నారు.

కృష్ణలంక హైస్కూలులో రిపేరు పనులు సత్వరచర్యలు తీసుకోబడ్డాయని మున్సిపల్ చైర్మెన్ ప్రకటన

విజయవాడ, ఆగస్టు 5: అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు మున్సిపల్ హైస్కూలు (కృష్ణలంక)లో విద్యార్థులు కూర్చునే నేలభాగం గట్టుచేయటానికి, పెచ్చు కప్పు కప్పించటానికి, దాసు తరగతులు చేపట్టేరుగా విభజించటానికి మధ్య పార్టిషను ఏర్పాటుకు, బ్లాక్‌బోర్డులు అవసరమైనవని తెప్పించటానికి, కావలసిన కుర్చీలు, బల్లల సమకూర్చుకోటానికి త్వరితగతిని చర్యలు తీసుకోబడుతున్నాయని మున్సిపల్ చైర్మెన్ డా. గడ్డె పూర్ణచంద్రరావు ఒక పత్రికా ప్రకటన చేశారు.

చైర్మెన్, సెక్రటరి, ఇంజనీయరు ఆ స్కూలును పరిశీలించటం జరిగిందని వేలగట్టుచేయటానికి, పెచ్చు తొలగకప్పించడానికి కుర్చీలుతెచ్చుకోటానికి, బ్లాక్‌బోర్డులనిర్మాణ, చేయటానికి ఎస్టిమేట్లు తయారు చేయాలని ఇంజనీరులను ఆదేశించటమేగాక ఆయన సమర్పించిన ఎస్టిమేట్లను ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదం పొందగలదనే ఆశాభావంతో ముందుగానే కాన్‌క్షన్ చేయటం జరిగిందని కూడా ఆయన తమ ప్రకటనలో పేర్కొన్నారు.

డా. పూర్ణచంద్రరావు తమ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు: "కృష్ణలంకలో అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు హైస్కూలు 1965—66 లో ప్రారంభింపబడింది.

ఒక అద్దె బిల్డింగ్‌లో ఈ హైస్కూలు ఏర్పాటు చేయబడింది. పెద్దలు లేనిస్థలం 'రిజ'కు తీసుకున్నారు. స్థలభావంవల్ల అక్కడ షిఫ్ట్ పద్ధతిలో ఒక ఉన్నత ప్రాథమిక పాఠశాల, ఒక హైస్కూలు నిర్వహింపబడుతున్నాయి.

గోవా గార్డెన్సులో 2 యకరాల మున్సిపల్ స్థలంలో హైస్కూలు భవన నిర్మాణం కోసం కేటాయించబడింది. అయితే ధనాభావంవల్ల అది జరగలేదు. అక్కడి ప్రజలవద్దనుండి కూడా విరాళాల రూపంలో సహకారం రాలేదు.

జూలై 28వ తేదీన విద్యార్థులు ఒక వినతి పత్రం సమర్పించారు. దానిలో నేల గట్టు చేయించాలని, పెచ్చు తొలగకప్పించాలని, కుర్చీలు, బల్లలు, బ్లాకు బోర్డులు ఏర్పాటు చేయాలని అందులో కోరారు.

చైర్మన్‌తోసహా మున్సిపల్ అధికారులు ఆ స్కూలు పరిశీలించి అవసరమైన రిపేరు పనులకు ఎస్టిమేట్లు తయారు చేయమని కోరటమే కాకుండా, ఎగ్జిక్యూటివ్ కమిటీలు ఆమోదం పొందుతున్న సమ్మకంతో ఆ ఎస్టిమేట్లను ఆమోదించటం కూడా జరిగిందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గత 28వ తారీకు సాయంత్రం మున్సిపల్ కమిషనర్లు సమావేశం జరుగుతుండగా కమిషనర్లు సభ్యులు శ్రీ ఎస్. రంగారావు నాయకత్వాన విద్యార్థులు కమిషనర్లు హాలులోకి చొచ్చుకొని రావటం, అక్కడ విద్యార్థులకు తగిన వసతులు కల్పించవలసిందిగా కమిషనర్లకు విజ్ఞాపన చేయటం పాటకులకు జ్ఞాపకమున్న విషయమే.

ఎరువులపై సుంకం

రద్దు చేయరని ప్రధాని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: రసాయనిక ఎరువుల మీద సుంకం విధిస్తూ గత బడ్జెట్‌లో చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకోవడం "వ్యవసాయిక అవసరాలకు అవసరమైన నిధుల అవశ్యకత పెరుగుతూ వున్నందున" సాధ్యపడదని, దాని విధించడం ఎవ్వరికీ సంతోషంగా లేనిమాట నిజమేనని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు లోకసభలో ప్రకటించారు.

శ్రీ రఘువీర్‌సింగ్ శాఖ అనుబంధ ప్రశ్న వేస్తూ శ్రీ మొరార్జీదేశాయ్ రాజీనామా తర్వాత, ఆర్థికశాఖను ప్రధాని స్వీకరించిన పరిస్థితిలో శ్రీ మొరార్జీదేశాయ్ ప్రజల కోర్కెలను కాదంటూ ఎన్నారని, కొన్ని విషయాలలో హామీలకు అంగీకరించలేదన్న భావం ప్రజలలో వ్యాపించిందన్నారు. ఇప్పుడు బ్యాంకుల జాతీయకరణద్వారా ప్రధాని అందరి మన్ననలు పొందారని, రైతులు అధికంగనలు పొందడానికి గాను శ్రీ దేశాయ్ విధించిన ఎరువులపై సుంకాన్ని ప్రధాని రద్దు చేస్తారా అని ప్రశ్నించారు.

దీనిపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి జోక్యం కలిగించుకొని, సభ్యుడు ప్రశ్న వేసిన తీరు అన్యాయంగా వుందన్నారు. ఎరువులపై సుంకం విధించాలన్న నిర్ణయం వ్యక్తిగతమైనదే కాదని, మొత్తం మంత్రివర్గానిదని చెప్పారు. శ్రీ దేశాయ్‌తోసహా ఎవ్వరూ యీనిర్ణయానికి సంతోషించలేదని వివరించారు. వ్యవసాయికుడు కావలసిన అదనపు నిధులకోసం దానిని గత్యంతరం లేక విధించామన్నారు.

ఆర్థికశాఖలో మంత్రి శ్రీ పి. సి. సేతీ మరికొన్ని ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ సుంకం రద్దు చేస్తూ అదనపు నిధుల సేకరణకు పార్లమెంటు కాంగ్రెసు సభ్యులు చేసిన ప్రత్యామ్నాయ సూచనలు పరిశీలనమీద సహాయకారికాదన్న నిర్ణయానికి వచ్చి, ఎరువుల మీద సుంకం వుంచడానికి నిర్ణయంచేశారన్నారు.

ఆంధ్ర, యు. పి. ప్రభుత్వాల సుంచి ఈ సుంకానికి వ్యతిరేకంగా విజ్ఞప్తులు వచ్చాయనికూడా ఆయన వివరించారు.

సభ్యుల మరికొన్ని ప్రశ్నలకు సుంత్రి సమాధానమిస్తూ ఎరువుల వాడకం 1963 లో 84.5 లక్షల టన్నులుకాగా, 1968లో 14 లక్షల టన్నులుగా, వీని ధర 47 శాతం పెరిగినప్పటికీ వుందన్నారు. ఎరువుల వాడకం వల్ల రైతులకు బాగా లాభిస్తున్నందున ఈ సుంకం పెద్దగా భరం అనిపించుకోవడం లేదన్నారు. ఈసుంకం ద్వారా వచ్చే మొత్తాన్ని వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వం వినియోగించుకొనగలదని చెప్పారు.

పెద్దాపురం వర్తకసంఘం వార్షికోత్సవం

పెద్దాపురం, ఆగస్టు 5: పెద్దాపురం వర్తక సంఘం దశమ వార్షికోత్సవం శ్రీ శ్రీరాం జయరామయ్య అధ్యక్షతన జరిగింది.

శ్రీ వంకాయల సూర్యనారాయణ వార్షిక నివేదిక చదవగా, సభవారు ఆమోదించారు. సిమ్మట వికగ్రీవంగా ఈ క్రింది వారిని సూచన కార్యవర్గంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షులు: శ్రీ శ్రీరాం వీరభద్రరావు, ఉపాధ్యక్షులు: శ్రీ శిరికి బలరామమూర్తి, కార్యదర్శి: శ్రీ అడ్డేపల్లి రామం, సహాయకార్యదర్శి: శ్రీ వంకాయల సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులు: శ్రీ శ్రీరాం జయరామయ్య, శ్రీ జంగారెడ్డి తిరుపతిరావు, శ్రీ దొడ్డి వీరభద్రరావు, శ్రీ కొత్తచ్చి రమణారావు, శ్రీ తమ్మన నూకరాజు, శ్రీపాలకుర్తి సత్యనారాయణమూర్తి, శ్రీ అడ్డే పల్లి రామసాయికారావులు.

అధ్యక్షులు శ్రీ శ్రీరాం వీరభద్రరావు, ఉపాధ్యక్షులు శ్రీ బలరామమూర్తి ప్రసంగించారు. కార్యదర్శి శ్రీ అడ్డేపల్లి రామం వందన సమర్పణ చేశారు.

కాంగ్రెసు పిచ్చిత్తికి కమ్యూనిస్టులు ఎత్తు

కాంగ్రెసువాదులకు కామరాజ్ హెచ్చరిక

కడలూరు, ఆగస్టు 5: కాంగ్రెసు పార్టీలో ఉండి, దానిని విచ్ఛిన్నం చేయడానికి కమ్యూనిస్టులు కాంగ్రెసులో ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు శ్రీ కె. కామరాజ నాడార్ ఇక్కడ అలా పించారు.

కొందరు కాంగ్రెసు నాయకులను తమ దాడిలక్ష్యంగా చేసుకుని కమ్యూనిస్టులు అనుసరించే పద్ధతులనుంచి ఆత్మరక్షణ చేసుకోవలసిందని కాంగ్రెసువాదులకు ఆయన హెచ్చరిక చేశారు.

రెండు రోజుల పాటు కొనసాగిన తమిళనాడు యువజన కాంగ్రెసు సభ ముగింపు సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ ఈ విషయం ప్రస్తావించారు.

విశేష చోటల్లో గుండ్రగోళాన్ని సృష్టించి అధికారం కైవసం చేసుకోవడం కమ్యూనిస్టులు మామూలుగా, సర్వత్రా అనుసరించే వ్యూహమనీ, అందువల్లనే గాంధిజీమాలించిన కుటీర పరిశ్రమలను విమర్శించిన కమ్యూనిస్టులు ఇప్పుడు వ్యవసాయ రంగంలో ట్రాక్టర్ల వినియోగానికి వ్యతిరేకంగా ఆందోళన జరుపుతున్నారనీ, ఇది పాత వైనుకటవైపు జరిగే పూర్తిగా విరుద్ధమైనదనీ కూడా శ్రీ కామరాజ అన్నారు.

"కమ్యూనిస్టుల స్వరూపస్వభావాలు, వారి లక్ష్యం నాకు బాగా తెలుసు" అని ఆయన విమర్శించారు.

బ్యాంకుల జాతీయీకరణ తమ పత్రికి మూలంగానే జరిగిందని చెప్పడానికి కమ్యూనిస్టులు ప్రయత్నిస్తున్నారనీ, నిజానికి ఈ నిర్ణయం ఒకటిన్నర సంవత్సరాల క్రితం జబల్పూర్ కాంగ్రెసులోనే జరిగిందని శ్రీ కామరాజ చెప్పారు.

రాష్ట్రపతి పదవికి జరుగనున్న ఎన్నికలలో శ్రీ సంజీవరెడ్డికి కోటు చేయరాదని కొందరు కాంగ్రెసు వాదులు తలా పెట్టినట్లు తమకు సమాచారం అందిందని శ్రీ కామరాజ అంపించారు.

కాంగ్రెసు పార్టీ ఆమోదించినవిధానాలు కాంగ్రెసు విధానాలనీ, పిటి విషయంలో కాంగ్రెసు వాదులు తీవ్ర వైఖరిని అనుసరించరాదనీ కూడా ఆయన అన్నారు.

రాష్ట్రప్రభుత్వం రాజకీయ దృక్పథంలో న్యాయమూర్తులను నియమిస్తున్నందుకు గర్హిస్తూ సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

— — :o:— —

సభాపతి పదవికి అభ్యర్థి విషయం

ప్రతిపక్ష నాయకులతో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 5: లోక్‌సభాసభాపతి పదవికి పరిశీలన అభ్యర్థిని ఎన్నుకునే విషయంపై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు పార్లమెంటులోని వేర్వేరు ప్రతిపక్షాల నాయకులతో చర్చలు జరిపారు. అయితే యీ చర్చలు యిష్టాగోష్ఠి తీరులను, కన జరుగబోయే ఎన్నికలకు పోటీ చేయనున్న అభ్యర్థులంపై ఆయా పార్టీ నాయకులుగల అభిప్రాయాలను తెలుసుకొనగోరేవి గాను మాత్రమే వున్నాయి.

చర్చలో పేర్కొన్నబడ్డ పేర్లు: ఉపసభాపతి శ్రీ భాదిలాల్, శ్రీ కె. హనుమంతయ్య, శ్రీ జి. యస్. ధిల్లన్, శ్రీ ఎల్. డి. భండారీ అయితే యీరుపర్గాలు కూడా యెట్టి హామీలను యివ్వటంజరుగలేదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తోంది. కాని యీ చర్చల సందర్భంగా కొందరు ప్రతిపక్షాల నాయకులు ప్రతిపక్ష అభ్యర్థిని నిలబెట్టడం బాగుంటుందని పేర్కొన్నారట.

అభ్యర్థులను ప్రతిపాదించేటందుకు గడువు ఆగస్టు 7వ తేదీ మధ్యాహ్నం వరకూ వున్నది. (యు. ఎన్. ఐ.)

అంతరాష్ట్రీయ చలనచిత్రోత్సవం

ఢిల్లీలో డిసెంబరు 5 నుంచి 18 వరకు నిర్వహణ

మద్రాసు, ఆగస్టు 5: పాలుగవ అంతర్జాతీయ చలనచిత్రోత్సవం డిసెంబర్ 15వ తేదీ నుంచి 18వ తేదీవరకూ ఢిల్లీలో జరుగుతుందని కేంద్ర రేడియో, సమాచార శాఖ సహాయ మంత్రి శ్రీ జి. కె. గుజ్రాల్ ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలియచేశారు.

ఈ ఉత్సవంలో 35 దేశాలు పాల్గొంటాయని ఆశిస్తున్నట్లు ఆయన వివరించారు. మద్రాసు, బొంబాయి, కలకత్తా నగరాలలో వారోత్సవాలు జరుగుతాయని ఆశించబడుతున్నట్లు కూడా ఆయన చెప్పారు.

ఈ ఉత్సవం సందర్భంగా అంతర్జాతీయ చలన చిత్రగోష్ఠి ఏర్పాటు అవుతుంది. చలనచిత్ర రంగంలోని ప్రసంగ ప్రముఖులు కొందరు ఈ గోష్ఠిలో పాల్గొంటారు.

ఉత్సవానికి, గోష్ఠికి విదేశీయులు వస్తున్నందున ఈ సందర్భంలో భారతీయ చలనచిత్ర పరిశ్రమను, దాని అభివృద్ధిని వివరించే కొన్ని చిత్రాలను ప్రదర్శించాలని సమాచార శాఖ యోచిస్తున్నదని కూడా మంత్రి తెలియజేశారు.

E UCATIONAL

శ్రీమతిగంధుల శకుంతలమ్మకళాశాల

జగ్గయ్యపేట— కృష్ణాజిల్లా.

జూనియర్‌ఇంటర్మీడియెట్, మొదటిసం వత్సరం బి. ఎ., బి.కామ్ తరగతులలో కొద్ది సీట్లు వున్నవి. రెగ్యులర్ తరగతులు ఇంకా వరకే ప్రారంభమైనవి. అడ్మిషన్ కోరుతున్న అభ్యర్థులు ప్రిన్సిపాల్‌ను వెంటనే సంప్రదించవలెను. వి. విశ్వేశ్వరయ్య, ప్రిన్సిపాల్.

సిటీ సివిల్ కోర్టు, మద్రాసు

O. P. No. 471/1968

పిటిషనర్: ఎం. సదాశివయ్య.

రెస్పాండెంటు: వల్లి కుమారి (పురఫ్ వసంత, నెల్లూరు)

విడాకులు పొందుటకు దాఖలు చేయబడిన పై పిటిషన్ 16-8-69 తేదీ 11 గం. లకు విచారణకై VIII వ అసిస్టెంటు కోర్టులో వాయిదా వేయబడినది. అనాదు నీవు కోర్టుకు హాజరు కానిచో పిటిషన్ ఎక్స్‌పార్టీగా తీర్మానింపబడును. పి. వి. సుబ్రహ్మణ్యం, వాది తరపు అడ్వకేటు.

మిషనరీ అమ్మకము

మోడి విమానము మొదట ఏమీ చెల్లించకుండా, ఫ్యాక్టరీ ధరలకే ఏడు ఏండ్ల కాలం నెలవారీ/ మూడు నెలలు/ ఆరు నెలలు/ ఏడాది వాయిదాల పద్ధతిన చెల్లించేట్లుగా స్థిరాస్తి సెక్యూరిటీలు లేకుండా బ్యాంకు రేట్ల వడ్డీ స్వంత పూచీలు లేకుండా వడ్డీలేకనే సంపాదిస్తూ చెల్లించే పద్ధతినమా మరియు 25% 35%, 50% మొదటచెల్లించే బారర్ విధానంలోను, ఇంకా అనేక వాయిదాల చెల్లింపు పథకముల ప్రకారమున్నూ లేతులు, చెల్లింగ్ (బ్రూస్)ఫార్మర్స్, డ్రిల్లింగ్, గ్రైండరు, ప్రింటింగు, కటింగ్, బాండ్‌సా వగైరాలన్నియు పొందవచ్చు. ఇవి శ్రేష్ఠమైనవి అతి సరసమైనవి దక్షిణ ఇండియాలోనేకొంది యంత్రాలు ఏండ్ల తరబడిగా పనిచేస్తున్నాయి!!! 5ఏండ్ల గ్యారంటీ. యంత్రాలు పనిచేసే విధానం ఉచితంగా ప్రదర్శిస్తాము. వెంటనే వెలుపకి. MODIAGENCY, 2 8/A/2 Post office Stroom, Madras—1.

జాతీయోత్పత్తికి వ్యవసాయరంగం దోహదం

1967-68 లెక్కల వివరాలు

బొంబాయి, ఆగస్టు 5: 1967—68లో జాతీయోత్పత్తి ప్రస్తుత ధరల ప్రకారం 27,932 కోట్ల రూపాయలు ఉన్నది. ఇది అంతకు క్రితం సంవత్సరానికన్నా 4.285 కోట్ల రూపాయలు ఎక్కువ. ఇందులో 3218 కోట్ల రూపాయల ఉత్పత్తి వ్యవసాయ రంగానికి చెందినది. అనగా గతసంవత్సరం కన్నా ఆ సంవత్సరం సంభవించిన పెరుగుదలలో ఇది 18.1 శాతం ఉన్నది.

రిజర్వు బ్యాంకు తాజాగా ప్రకటించిన బులెటిన్‌లోని జాతీయోత్పత్తి అంచనాలలో ఈ విషయాలు వెల్లడైనాయి.

1960—61 ధరల ప్రకారం చూస్తే 1966—67 లో 302.4 రూపాయలుగా ఉన్న తలసరి ఆదాయం, 1967—68లో 321.3 రూపాయలకు అనగా 6.2 శాతం పెరిగింది.

1960—61లో తలసరి ఆదాయం 306.2 రూపాయలు కాగా, అది 1964—65లో 333.6 రూపాయలు ఉన్నది. అది 1965—66లో 307.3 రూపాయలకు తగ్గిపోయింది.

1960—61 లో జాతీయోత్పత్తి ప్రస్తుత ధరల ప్రకారం 14,991 కోట్ల రూపాయలు ఉన్నది. ఇది 1965—66లో 23,885 కోట్ల రూపాయలున్నది. 1966—67లో ఇది 14.5 శాతం అనగా 27,338 కోట్ల రూపాయలకు పెరిగింది.

జాతీయోత్పత్తి ఉత్పత్తి ధర ప్రకారం కూడా 1965—66లో 21,799 కోట్ల రూపాయలున్నది. 1966—67 నాటికి 14.7 శాతం అనగా 25,002 కోట్ల రూపాయలకు పెరిగింది. 1967—68లో ఇది 29,377 కోట్ల రూపాయలకు పెరిగింది.

జాతీయ నికరాదాయం 1960—61 ధరల ప్రకారం, 1966—67 లో 15,173 కోట్ల రూపాయలు ఉన్నది. 1967—68 నాటికి 16,525 కోట్లకు అనగా 8.9 శాతం పెరిగింది.

బెల్‌ఫాస్ట్‌లో రెండు క్రైస్తవ వర్గాల తీవ్ర దౌర్జన్యకాండ

ఇళ్లకు నిప్పు: దుకాణాల లూటీ: పోలీసుల హెచ్చరిక 22 మందికి గాయాలు

బెల్‌ఫాస్ట్, ఉత్తర ఐర్లాండ్, ఆగస్టు 5: ప్రొటెస్టెంట్, కాథలిక్ వర్గాలకు చెందిన గుంపులు మొన్న రాత్రి బెల్‌ఫాస్ట్‌లో రాళ్ళు, పెట్రోల్ బాంబులు విసురుతూ, దుకాణాలు లూటీచేస్తూ, స్వైరవిహారం చేయడంతో కనీసం 22 మంది గాయపడ్డారు. వీరిలో 10 మంది పోలీసులు.

ప్రొటెస్టెంట్ల వూరేగింపు, మొన్నసాయంత్రం కాథలిక్‌లవాడ సమీపాన పోతుండగా ప్రజ్వరిల్లిన దౌర్జన్యకాండకు సంబంధించి 27 మందిని అదుపు చేయడం జరిగిందని, పోలీసులు నిన్న చెప్పారు.

వూరేగింపు దారులపై పిపాలు, రాళ్ళు విసరడం జరిగింది. ప్రొటెస్టెంట్లు ఆ సమీపవాడపై దాడి చేయడానికి ప్రయత్నించారు. ఆ తర్వాత కొన్ని ప్రాంతాలలో యిళ్లపైన పెట్రోలు బాంబులు విసిరి చేయబడ్డాయి. పెక్కుయిళ్ల తెరలకు నిప్పంటుకున్నది.

ఒక కాథలిక్ ప్రాంతంలో తన దుకాణం పైభాగాన నివసిస్తున్న 71 సంవత్సరాల ప్రొటెస్టెంట్ వృద్ధురాలి యింటికి గుంపులు నిప్పు పెట్టడం జరిగింది. ఆమె గాయపడకుండా తప్పించుకున్నప్పటి గాని, ఆమె ఆస్తి బాగాదెబ్బ తిన్నదని అధికారులు చెప్పారు.

పలు దుకాణాలు లూటీ చేయబడినవని నగరం, వస్త్రాలు, గృహ కృత్యాలకు పనికివచ్చే వస్తువులుదొంగిలించబడినవనిపోలీసులుచెప్పారు పరిస్థితి యింకా హీనంగా ఉన్నదని. అయితే అది తమ అదుపులోనే ఉన్నదని తాము, భావిస్తున్నామనీ నిన్న ఉదయం స్థానిక కాలమానం ప్రకారం 3—30 గంటలకు (భారతీయ కాలమానం ప్రకారం ఉదయం 8 గంటలు) సీనియర్ పోలీసు అధికారి ఒకరుచెప్పారు.

దుర్దశ్యకాండ సంభవించగా, పోలీసులపై వీధుల నక్క నుంచి రాళ్ల వర్షం కురిసింది.

ప్రశంసా పద్యాలు చదివారు. శ్రీయుతులు దీని నరసింహాచార్యులు, పరాశరం కృష్ణమాచార్యులు,

సంజీవరెడ్డి మొదటి ఓట్లుతో నెగ్గడం అనుమానం

కాంగ్రెసులో కొందరు సభ్యుల అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 5: రాష్ట్రపతిపదవికి పోటీచేస్తున్న తమ అభ్యర్థి శ్రీ సంజీవరెడ్డిని గెలిపించాలని కాంగ్రెసు నాయకులు తీవ్ర కృషి చేస్తున్నారు.

వివిధ రాష్ట్రాలలో కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల సమావేశాలు జరుపుతున్నారు.

కేంద్ర కాంగ్రెసు నాయకులలో కొంతమంది వివిధ రాష్ట్రాల రాజధానులలో పర్యటనకు వెళ్ళినట్లని రూఢిగా తెలుస్తున్నది.

కాంగ్రెసుపార్టీ అధిష్ఠానవర్గం పార్టీలో పలుకుబడిగల సభ్యులను, సమీకరించి శ్రీ సంజీవరెడ్డికి అనుకూలంగా తీవ్రప్రచారం చేయడానికి తగు ఏర్పాట్లు చేస్తున్నది. ఈ విషయమై శ్రీ ఎస్. కె. పాటిల్, శ్రీ అతుల్య ఘోష్‌లు అమృత్‌సర్ కృషి ప్రారంభించారు.

రాష్ట్రపతి ఎన్నికలకు మున్నెన్నడూ ఇంతటి ప్రాధాన్యం లభించలేదు. దేశంలో రాజకీయ పరిస్థితిలో హఠాత్పరిణామే ఇందుకు కారణం.

బెంగుళూరు ఎ. ఐ. సి. సి. సమావేశానంతరం కాంగ్రెసు పార్టీలో ముఠా తగవులు తీవ్రమైనాయి. దీనివల్ల శ్రీ సంజీవరెడ్డి గెలుపు విషయమై కొంతమంది కాంగ్రెసు నాయకులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు అనుమానిస్తున్నారు.

పార్లమెంటు లాబీలో సంజీవరెడ్డి, వి. వి. గిరి, దేశముఖ్‌లను గురించే అధికంగా చర్చలు జరుగుతున్నాయి.

మొదటిసారి లెక్కింపులో శ్రీ సంజీవరెడ్డి నెగ్గక పోవచ్చునని, ఒక వేళ రెండవ సారి లెక్కింపులో నెగ్గినా అది విజయం కాదని కొంతమంది కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు ఆందోళనపడుతున్నారు.

ఉత్తరప్రదేశ్‌కు చెందిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యుల సమావేశం నిన్న ఇక్కడ జరిగింది. దీనికి కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ సాదిక్ అలీ, విదేశాంగ మంత్రి శ్రీ దినేష్ సింగ్‌లు కూడా హాజరైనారు.

శ్రీ సంజీవరెడ్డికి వోటువేయాలని నాయకులు విజ్ఞప్తి చేసినప్పుడు, కొంతమంది సభ్యులలేచి లాబీలోకు వెళ్ళారు. తరత్రా కాంగ్రెసు సభ్యులనేమి చెబుతున్నారో వెళ్ళి వివరించిందిగా నాయకులకు నచ్చాయన్నారు. "వీరు ఇక్కడకు వచ్చి నమ్మకాన్ని గురించి ఉపన్యాసాలు ఇవ్వడం వల్ల ప్రయోజనంలేదు." అని కూడా సభ్యులు అన్నారు.

లాబీలో జరిగే గుసగుసలు పట్టించుకోకుండా సభ్యులు ఎవరి త్రోవన వారు వెళ్లిపోవాలని శ్రీ సాదిక్‌అలీ ప్రభృతులు సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

ఆగస్టు 16వ రాష్ట్రపతి ఎన్నిక జరిగిన తర్వాత కాంగ్రెసు పార్టీ ప్రస్తుత నాయకత్వాన్ని పార్టీలోని మరొక వర్గం దింపివేయడానికి తప్పక ప్రయత్నించగలదని పార్టీలోని కొంతమంది సభ్యులు ప్రచారం చేస్తున్నారని, వీరిపై క్రమశిక్షణా చర్యగైకొనాలని మధ్యప్రదేశ్‌కు చెందిన కాంగ్రెసు పార్లమెంటు సభ్యుడు శ్రీ వోరాని తిరాజ సింగ్ కాంగ్రెసు అధ్యక్షునికి, ప్రధాన మంత్రికి వ్రాసిన లేఖలో విజ్ఞప్తి చేశారు.

—:o:—

గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదంపై న్యాయవిచారణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: జూన్ 21న వారణాసి సమీపాన అలహాబాద్–గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పడంపై న్యాయవిచారణ జరపాలని నిన్న రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు కోరారు.

రైల్వేశాఖ దర్యాప్తు వారికి సంతృప్తి కలించలేదు. నిష్పాక్షిక దర్యాప్తు అ ఎక్స్‌ప్రెస్ పట్టాలుతప్పిందన్నారైల్వేపాలకవర్గం నాయకుల్లు వారు సంశయం వ్యక్తం చేశారు.

రైల్వేశాఖమంత్రి డాక్టర్ రామ్‌సుభగ్ సింగ్ రాజీనామా చేయాలని కొందరు ప్రతిపక్ష సభ్యులు కోరగా, ఏమాంటి దర్యాప్తు జరగకుండానే బాధ్యతను వదిలించుకోవడం కోసమే సింగ్ కోరిక ప్రజలను కొందరు రీతిగా విమర్శించారు.

రైల్వే మంత్రి రాజీనామా చేయాలన్న కోరికను కాంగ్రెసు సభ్యులు వ్యతిరేకించారు. డాక్టర్ సింగ్ రాజీనామా చేయాలని కోరే వారు గత నెలరోజుల క్రిందట బెంగాల్ శాసన సభలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి శ్రీ జ్యోతిబాసు రాజీనామాకోరిన శ్రీ పి. సి. మిత్రా (రాం) అన్నారు.

జూన్ 21న, జూలై 14న జరిగిన రెండు పెద్ద ప్రమాదాలపై రైల్వేమంత్రి చేసిన ప్రకటనలపై రాజ్యసభలో జరుగుతున్న చర్చలో శ్రీ రాజనారాయణ (ఎస్. ఎస్. పి.) పాలకుల్లోలు వ్యాయపరిపాలన జరపడంతో రైల్వే పాలకవర్గంలో ప్రజల విశ్వాసం చెదిరి పోతుందని పేర్కొన్నారు.

డాక్టర్ సింగ్ ప్రకటన మొదలు "నిష్పాక్షిక దర్యాప్తు జరుగుతున్నదని అయన అంటూ వచ్చారు. రైల్వే అధికారులు నిర్లక్ష్యంతో ప్రమాదానికి దారి తీసారని కూడా అయన అంటూ వచ్చారు.

రాజీనామాలను తీసుకు రావలదని శ్రీ పి. సి. మిత్రా (రాం) హెచ్చరిస్తూ, ప్రమాదాలకు సిబ్బందిలో బాధ్యత లేని గలంలో రైల్వేశాఖ జరిపిన దర్యాప్తులో నిర్లక్ష్యంచేసిన సంబంధాలున్నవన్నారు.

రిజర్వు చేయని పెట్టెలలో ప్రయాణించేవారి పేర్లను కూడా రైల్వే బయలు దేరేముందు వసూలు చేసే పథకాన్ని ప్రవేశపెడితే, ప్రమాదానికి గురియైన ప్రయాణీకులను గుర్తించడానికి, మృతుల కుటుంబాలకు పరిహారం చెల్లించడానికి ఎంతగానో సహాయం అవగలదని అయన సూచించారు.

ప్రధాని సంపద విలువ మదింపు

పొరపాట్లు లేవని లోక్‌సభలో సేథీ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: అహమ్మదాబాద్‌లో ప్రధాని మంత్రికి గల ఆస్తి విలువ 1,75,000 రూపాయలని 1965–66 నుంచి 1968–69 వరకుగల కాలంలో సంపదపన్ను అధికారులు అంచనా వేశారని, ఈ విలువ తిరిగి మదింపు చేయవలసిన అవసరం ఆ కాలంలో కనిపించలేదని లోక్‌సభ సోమవారం మంత్రి శ్రీ పి. సి. సేథి నిన్నలోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖిత పూర్వకంగా యిచ్చిన సమాధానంలో తెలియజేశారు.

శ్రీ మధులిమయే ప్రశ్నకు సమాధానమిస్తూ, 25 వేల రూపాయల విలువయిన ఆభరణాలు సంపదపన్ను చట్టంలోని 5(1)(15)అధికరణం క్రింద 19[illegible]-63 పన్ను మదింపులో సంపదపన్ను మదింపు నుంచి మినహాయించాలని అయన తెలిపారు.

1963–64 మదింపు సంవత్సరంలో అమలులోకి వచ్చిన 1963 లక్ష్మికి చట్టం ఈ రాయితీని ఉపసంహరించిందని, అయన అన్నారు. 1963–64 నుంచి 1965–66 వరకు గల సంవత్సరాలలో సంపద లెక్కలు తెలిపేటప్పుడు ప్రధానమంత్రి తమకు గల ఆభరణాల పూర్తి విలువ తెలియజేసి అందులోనుంచి 25 వేల రూపాయల విలువను తీసివేసి మిగతా విలువనే ప్రకటించారని అయన వివరించారు.

ప్రధానికి ఆ కారులు సరఫరా చేసిన పారంలో పాతవైనందున ఈ పొరపాటు జరిగినదని, 1963 చట్టంలోగల నియమాలు ఈ పారంలలో పొందుపరచబడలేదని అయన తెలిపారు. అయితే ఈ విధంగా విలువతగ్గించి నందువల్ల లభించగల ప్రయోజనాన్ని అనర్హులు వినియోగించుకొనడం జరగలేదన్నారు.

మామూలుగా అయితే, పన్ను విధింపు నిమిత్తం ఆ మినహాయించబడిన సంపత్తిని నికర సంపదను కలపడం మినహా మరో విధంగా ఆ పొరపాటుపై చర్యగైకొనడం జరగదని అయన చెప్పారు. ప్రకటించబడిన సంపద విలువ, మదింపు చేయబడిన నికర విలువలో 20 శాతంకన్నా మించలగ్నలేదు గనుక, జరిమానా విధింపుకు వీలులేదు.

కొన్ని సంవత్సరాలుగా ఆ ఆభరణాలు వారి సొత్తుగా వున్నవని, అందువల్ల అవి ఎక్కడ నుంచో వచ్చినవన్న విషయంలో సందేహం లేదని శ్రీ సేథి చెప్పారు. 1962 నవంబర్‌లో, చైనా దురాక్రమణ జరిగినప్పుడు ప్రధాన మంత్రి తమ భంగారు ఆభరణాలన్నీ విరాళంగా యిచ్చి వేశారని అయన తెలిపారు.

కాని ఆ తర్వాత ఆభరణాలు, నగల విషయంలో ప్రధాని అందజేసిన లెక్కల్లో ఈ విధంగా విరాళమిచ్చిన విలువను తగ్గించడం పొరపాటున తగ్గించలేదని అయన వివరించారు.

రాజధానిలో ప్రైవేటు పాఠశాల ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 5: బృహత్తర హైదరాబాద్ ప్రయివేట్ పాఠశాలల సంఘం వారి కృషి ఫలితంగా నగరంలోని 130 ప్రయివేటు పాఠశాలలు మామూలుగా పని ప్రారంభించాయి. ఆ పాఠశాలల విద్యార్థులు తరగతులకు హాజరవుతున్నారు.

భయంవల్ల తిరిగి ప్రారంభించడానికి జంకే పాఠశాలల వారు త్వరలోనే తిరిగి ప్రారంభించ గలరని సంఘం ఒక ప్రకటనలో పేర్కొన్నది.

విద్యార్థుల ప్రయోజనాలు దృష్ట్యా ప్రారంభిస్తున్నారు.

అమెరికా అధ్యక్షులు శ్రీ రిచర్డ్ నిక్సన్ జూలై 31న న్యూఢిల్లీ విచ్చేసినప్పుడు భారత తాత్కాలిక రాష్ట్రపతి శ్రీ హిదయతుల్లా ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, తదితర అధికార ప్రభృతులు స్వాగతమిచ్చారు. అస్వాగతానికి, శ్రీ రిచర్డ్ నిక్సన్ సమాధానమిస్తున్న దృశ్యం. వారి ప్రక్కన నిలబడివున్నవారు తాత్కాలిక రాష్ట్రపతి హిదయతుల్లా.

చిన్న రైతుల అవసరాలకు ప్రాధాన్యం

జగీవన్ రామ్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: ప్రభుత్వం భవిష్యత్తులో చేపట్టే వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాల్లో చిన్న రైతుల అవసరాలకు అత్యధిక ప్రాధాన్యమివ్వగలదని, ఆహారమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రామ్ నిన్న లోకసభ కలుగజేసుకున్న వ్యవసాయశాఖ మంత్రి మరియు కార్యదర్శి శ్రీ రత్న్ లాల్ లో జరిపిన యుద్ధ చర్చలపై జరిగిన చర్చలో తెలియజేశారు.

కొద్ది సంఖ్యలో వున్న ధనిక రైతులకు మునుముందు కూడా వ్యవసాయరంగ అభివృద్ధిలో అధిక ప్రయోజనాలు లభించినట్లయితే, సాధికంగా తీవ్రమైన ఉద్రిక్తత నిర్మూలనలదని అయన చెప్పారు. అంతేగాక, సాగుకు లాయకీ అయిన భూమిలో అత్యధిక భాగం చిన్నరైతుల అదీనంలో వున్నందున ఉత్పత్తిని పెంచడానికి కూడా వారికి సహాయపడడం అవసరమని అయన వివరించారు.

ఆంధ్రపత్రిక

తుఫాన్ బాధితులకు సహాయనిధి

మే నెల 16వ తేదీనుంచి 4 రోజులపాటు నెల్లూరు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరులు, ఖమ్మంజిల్లాలు బ్రహ్మాండమైన తుఫానుదెబ్బకు గురియైనవి. వర్షాలు పరదలు సంభవించి అపారమైన నష్టం వాటిల్లినది. చేలమీది పంటలు చేలమీదనే దెబ్బతినిపోయినాయి. విశేష జననష్టం, పశునష్టం సంభవించింది. ఇళ్లు కూలిపోయినవి లేకుండా నిర్వాసితులైనారు. ఈవిధంగా తుఫానువలన బాధ రాష్ట్రాన్ని తీవ్రంగా వేధించింది. ఈ బాధితులలోనైనవారికి ఎవరి శాయశక్తిని వారు సహాయం చేయడం మానవీయుడైన ధర్మం. అందుకుగాను ఆంధ్రపత్రిక తుఫాను బాధితుల సహాయార్థం నిధిని ప్రారంభం చేసింది. బాధలో వున్న తోటి మానవులకు తోచినరీతిని సహాయం చేయడం ధర్మవారుగా ఆంధ్రప్రజలకూ, యావద్భారత ప్రజలకూడా ఈ పుణ్యకార్యంలో పాలుపంచుకుని తమ ధర్మాన్ని నిర్వహించగలరని మా విశ్వాసం. ప్రతి విరాళము సంబంధవారి పేరుతోసహా ప్రకటించబడుతుంది. విరాళాలు మొత్తాలను ఆంధ్రపత్రిక 7, కంబుచెట్టు వీధి, మద్రాసు—1కిగాని, గాంధినగరం, విజయవాడ—3కి గాని పంపించవచ్చును.

కెక్కులు, డ్రాఫ్టులు పంపేవారు వాటిపై "ఆంధ్ర సైక్లోన్ రిలీఫ్ ఫండ్" అని వ్రాసి, కేరాఫ్ మేనేజరు, ఆంధ్రపత్రిక అని వ్రాయాలని అభ్యర్థన.

5–8–69వ తేదీన ఆంధ్రపత్రిక వాడ 2–00

విజయవాడ కార్యాలయానికి అందిన విరాళాలు:

ఎ. రాములు, పీపురుపల్లి	13–60
ఎన్. ఉపేంద్రరెడ్డి హైదరాబాద్ (శ్రీ వెంకటేశ్వరస్వామి పేరుమీదుగా పంపినది)	10–00
మాలిపెద్ది జగ్గారావు, పెక్కులి	5–00
పెంటకోటి సత్యనారాయణ అండ్ కో, అనకాపల్లి	5–00
గోగుల వెంకటరమణయ్య అండ్ సన్స్, కాప్రా	3–00
నట్టపు సూర్యనారాయణ, కొత్తగూడెం	3–00
దీగల వెంకటరమణ విశాఖపట్నం	2–00
నీలకంఠరావు, శ్రీనివాసరావు, వీరమాచనేని హనుమంతరావు, కేసరపల్లి	2–00
పెంటకోటి సత్యనారాయణ అండ్ కో సిబ్బంది, అనకాపల్లి	2–00
పి. చంద్రశేఖరం, పెక్కులి	1–00
కె. ఎ. ప్రభ కర్, హిందు స్టూర్ రిక్రియేషన్‌క్లబ్, లోకో ఆఫీసు స్టాప్ యు. ఎస్. ఐ. కార్పొరేషన్ ఆదోని	15–00
బి. శ్యామసుందర్, అదిలాబాద్	10–00
కె. రామమోహనరాజు, కొత్త పల్లంచ	5–00
పెట్లపల్లి శ్రీ జయలక్ష్మి & నడింపూరావు సిరి పూర్, కాగజ నగర్	2–00

3–8–69వ తేదీన మద్రాసు కార్యాలయానికి చేరిన విరాళాల వివరాలు.

పి. ఎస్. అప్పర్ ప్రైమరీస్కూలు విద్యార్థులు, ముదినేపల్లి (గుంటూరు జిల్లా)	3–00
శ్రీ ఎస్. వి. నారాయణస్వామి ఎర్రగుడి	2–00
మొత్తం	1,53,795–36

ఇందిరాగాంధీ కమ్యూనిస్టు ఏజెంటు

రాజాజీ విమర్శ: పదాని నాయకుల తత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొనాలని కాంగ్రెసు వాదులకు విజ్ఞప్తి

మద్రాసు, ఆగస్టు 5:

కాంగ్రెసువాదులు పిరికితనాన్ని విడిచిపెట్టి తాము నమ్ముతున్న నిజమైన సిద్ధాంతాలను ధైర్యంగా ఎదుర్కొనాలని, పొరబడి దారి 'అర్థభానిసలు'గా చేసే కమ్యూనిజం ప్రమాదం నుంచి దేశాన్ని కాపాడాలని స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు విజ్ఞప్తి చేశారు

"కాంగ్రెసు సోదరులారా! ఇటు వినండి,' అనే శీర్షిక క్రింద తాజా 'స్వరాజ్య' పత్రికలో రాజాజీ వ్యాసం వ్రాస్తూ పై విధంగా విజ్ఞప్తి చేశారు.

రాజాజీ తన వ్యాసంలో క్రింది విధంగా పేర్కొన్నారు:

"శ్రీమతి ఇందిరాగాంధి 'పెద్దందారి' వైఖరి (మేనేజిమెంటు)తో చాలా మంది కాంగ్రెసువాదులు ఏకీభవించడం లేదు. ఆమె గారు ఇప్పుడు బహిరంగపరచి అనుసరిస్తున్న విధానంతోకూడా ఈ కాంగ్రెసు వాదులు ఏకీభవించడంలేదు. కాని వీరు శ్రీమతిగాంధి నాయకత్వాన్ని పట్టుకుని వ్రేలాడుతూ తాము నమ్ముతున్న సిద్ధాంతాలను పైకి చెప్పలేక భయపడుతున్నారని నేను భావిస్తున్నాను. ఇలాంటి పిరికి తనానికి కాంగ్రెసువాదులు స్వస్తిచెప్పాలి. పార్టీకంటే దేశం ముఖ్యం.

శ్రీమతి ఇందిరాగాంధి కమ్యూనిస్టులకు వారి అనుయాయులకు ఏజంటుగాను, 'సాధనం'గాను మారింది.

సాహసంతో ఎన్నో త్యాగాలు చేసి దేశానికి స్వాతంత్ర్యం సాధించిన దేశ భక్తులు ఈ నాడు శ్రీమతి గాంధికి దూరమయ్యారు

శ్రీమతి ఇందిరాగాంధి ఏపేరులో నైనప్పటికి కమ్యూనిస్టు విధానాలు అనుసరిస్తే, 'పరిసక్వం గాని నాయకత్వంతో' దేశానికి నిరంకుశ పాలన సంప్రాప్తించడం తథ్యం. క్రమక్రమంగా సమాజ జీవితంలో స్వేచ్ఛ అంతరించి పోతుంది.

ఈ వినాశకర మార్గాన్ని నిరోధించాలంటే ఇతరులనుంచి తమను రక్షించుకొనడానికి కాంగ్రెసు 'కులమే' లేక 'తెగయే' గతి అనుకునే భావాన్ని కాంగ్రెసువాదులు విడనాడాలి. కాంగ్రెసులోనే వుండి విజేదాలు వెల్లడించకుండా గడువవచ్చునని వారు భావిండం భ్రమ. కాంగ్రెసువాదులు ఆత్మ విశ్వాసం, ధైర్యంతో పని చేస్తూ వాస్తవాన్ని గౌరవించాలి.

నా ఉద్దేశంలో రాజకీయాలు, ప్రజాస్వామ్యం, పార్టీలు— ఇవన్నీ దేశానికి సేవచేయడానికే ఉద్దేశించినవి అంతేకాని ఎవరోఒకరి అధికారం కోసం కుట్రలు పన్నడం ద్వారా లక్ష్యాన్నిసాధించుకొనడానికి ఇవి ఉద్దేశించి లేవు.

జాతీయకరణను వ్యతిరేకించే వారిని అభివృద్ధి నిరోధకులుగా ఆరోపించడం తప్పు. అజ్ఞానం ఫలితంగా ఇలాంటి అవాకులు పలుకుతుంటారు. నిజానికి ఎవరు అభివృద్ధి నిరోధకులు? పొరుల స్వేచ్ఛను దోపిడీ చేసి, వారిని అర్థభానిసలుగా మార్చాలని కోరే వారే అభివృద్ధి నిరోధకులు.

కాంగ్రెసువాదులు ఇప్పటికైనా సరే తాము నమ్ముతున్న సిద్ధాంతాలకు కట్టుబడి వుండకపోతే రానున్న సంవత్సరాలలో మన దేశంలో పరిస్థితులు సహించలేని విధంగా రూపాంతరం చెందుతాయని హెచ్చరిస్తున్నాను".

—:o:—

సైగాన్, ఆగస్టు 5: ఈ వేసవిలో దక్షిణ వియత్నామ్‌నుంచి అమెరికా 10 వేల సైన్యాన్ని ఉపసంహరిస్తున్నది. ఇందుకు ప్రతిగా ఉత్తర వియత్నామ్ సుమారు 7500 మంది సైనికులను ఉపసంహరిస్తున్నది. గత ఆరువారాలలో దక్షిణ వియత్నాంలో యుద్ధం చప్పబడింది. చెదురుమదురుగా మాత్రమే సంఘర్షణలు జరుగుతున్నాయి.



అంగారకునిపై పోవుబిలములు

పాసిడేనా, కాలిఫోర్నియా, ఆగస్టు 5:— ఆరు కోట్ల మైళ్ళదూర దనుంచి మారినర్ 7 గత రాత్రి ప్రసారం చేసిన అంగారక గ్రహం దక్షిణ ధ్రువం తాలూకు టెలివిజన్ చిత్రాలలో, ధ్రువాగ్రాన మంచుతో నిండి ఉన్న శిఖరాలు బహిర్గతమయ్యాయి. అవి ధ్రువ ప్రాంతాలలోపలి వరకు విస్తరించబడివున్నాయి.

మారినర్—7 రోజుకో సారి అంగారకునికి 2 వేల వాట్లకర్ మైళ్ళ ఎత్తున దూరాన పోతూ యథాతథంగా ప్రసారం చేసిన ఈ చిత్రాలపరంతో ఉన్నత ప్రమాణానికి చెందినవిగా ఉన్నవని, యుక్కడి ప్రయోగశాలలోని శాస్త్రవేత్తలు చెప్పారు.

ఈ చిత్రాలు భూమిపైకి ప్రసారం కావడానికి 5 నిమిషాల సమయం పట్టింది. వీటిలో శిఖరాలు, ధ్రువాగ్రం ఆకార రేఖలు కనిపించాయి. కనిపించిన విద్యుత్ తరంగాల తాకిడి వల్ల చిత్రాలన్నీ దగిలిపోయాయి, టెలివిజన్ ప్రేక్షకులపై తలత్రిప్పుతూ ధ్రువ ప్రాంతం అస్పష్టంగా వుంది.

మొత్తం 31 సరళులుగా ఈ చిత్రాలు ప్రసారమైనాయి. ఇవి మారినర్—7లో రోజ్‌లో అమ్మకరిలిపి, నేటి రాత్రి తిరిగి ప్రసారమైనప్పుడు, మెరుస్తున్న అంగారక ధ్రువాగ్రం, దానిపై గల విచిత్రమేనం స్పష్టంగా కనపడగలవని భావించ బడుతున్నది.

ఈ స్పష్టమైన చిత్రాలు 'అత్యద్భుతంగా' ఉండ గలవని శాస్త్రవేత్తలు జోస్యం చెప్పారు.

"ధ్రువాగ్రం చిత్రాలు చూసేదాకా వేచి ఉండండి" అని ఒక శాస్త్రవేత్త అన్నారు.

పోయిన బుధవారం నాడు ఉల్కలో ఢీకొన్నందువల్లనో ఏమో, మారినర్—7 ప్రసార విభాగాలు కొంత దెబ్బ తిన్నప్పటికీ, కార్డ్ రోజుల క్రిందట అంగారకమధ్య రేఖాప్రాంతంపై నుంచి దూసుకు పోయిన మారినర్—6 కన్నా మంచి చిత్రాలనే ప్రసారం చేస్తున్నది.

అంగారక గ్రహానికి దగ్గర నుంచి తీయబడిన చిత్రాలలో మొట్టమొదటి టెలివిజన్ తెరలపై కదులాడడం ప్రారంభం కాగానే మారినర్ టెలివిజన్ ప్రయోగ విభాగం డైరెక్టర్ డాక్టర్ రాబర్ట్ రెయిటన్ "ఈ చిత్రాలు అంగారక గ్రహం నుంచి యథాతథంగా మాకు ప్రసారమవుతున్నాయి" అని ప్రయోగశాలదూరదర్శనయంత్రంలో సగర్వంగా ప్రకటించారు.

మారినర్—7 అంగారక మధ్యరేఖ నుండి దక్షిణ ధ్రువం వైపునకు వెళ్ళి ఆ తర్వాత గ్రహం వెనుకభాగాన అదృశ్యమై పోయింది.

అరగంట తర్వాత అది అంగారక గ్రహం రెండవ వైపునుంచి బయటికి వచ్చి, రిలాక్స్ అవే సుందర చిత్రాలు, వైజ్ఞానిక సమాచారాలు తిరిగి ప్రసారం చేయ గలిగింది.

నిన్న రాత్రి ప్రసారమైన చిత్రాలు ధ్రువాగ్రం ప్రాంతంలో [illegible] తోటి నిండిన దీలమయిన చిత్రాలు ధ్రువాగ్రం అంచులు స్పష్టంగా మొట్టమొదటి సారిగా చూడడానికి వీలు కలిగించాయి. ఇది ఒక సరళ రేఖవలె ఉన్నదని, ఒకప్పుడు భావించడం జరిగి ఉన్నది.

నిన్న రాత్రి యథాతథంగా ప్రసారమైన చిత్రాల నడుమ భాగీత ఉన్నది. అంగారకునివాతావరణం, ఉపరితలంపై జరిపిన పరీక్షల తాలూకు ఫలితాలు సాంకేతికంగా యీ గీతల మధ్య పంపిణీ చేయబడ్డాయి.

తెలంగాణా మేలుకోసం మంత్రివర్గంలో చేరిక

మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు స్పష్టీకరణ

హన్మకొండ, ఆగస్టు 5: తెలంగాణా మేలు కోసమే గత మంత్రివర్గంలో చేరాను, విజ్ఞప్తి తెలంగాణా ప్రజల సేవకే అంకితమని, ఆర్థిక మంత్రి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు స్పష్టీకరించారు.

ఇక్కడి నర్తక సంఘ భవనంలో ఏర్పాటు చేయబడిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో శ్రీ వాసుదేవరావు ప్రసంగించారు. వ్యక్తిగత ప్రయోజనాల కోసం మంత్రి పదవి నలంకరించలేదన్నారు.

ఇప్పుడు వ్యవస్థాపన ఎదుర్కొని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించ వలసిందిగా అయన విజ్ఞప్తిచేశారు.

ఉద్యోగ తెలంగాణా ఉద్యమం ఉధృతంలో కార్యకర్తలలో ఉన్న భేదాభిప్రాయాలు పండి వచ్చినవి దాదాపు సమ్రదాయాలు పరులు తెలంగాణా ఉద్యమంగా చిత్రించారని చిన్న నీటి పారుదలమంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి చెప్పారు.

తెలంగాణా మీనులు సమస్యలు గురించి నేను లేని గలవని, నాన్ ముల్కీ ఉపాధ్యాయులను వారి అభ్యర్థనపై అంధ్ర ప్రాంతానికి బదిలీ చేయడం జరుగుతున్నదని, తెలంగాణా ఉద్యోగుల ప్రమేయమున గూర్చి కేంద్రదర్యాప్తు సంఘం యోచిస్తున్నదని మంత్రి శ్రీ పురుషోత్తమరెడ్డి చెప్పారు.

జిల్లా అవసరాలను తీర్చడంలో తమతో సహకరించ వలసిందిగా అయన విజ్ఞప్తిచేశారు.

సమావేశం మధ్యలో నల్గొండ జిల్లా శాసన సభ్యుడు శ్రీ నిమ్మల రాములు ఒక హోటలుకు కాఫీ తీసుకోవడానికి వెళ్లినప్పుడు ఒక దుండగుడు ముఖంపై కొట్టగా నెత్తురు వచ్చినది. శ్రీ రాములును ప్రథమ చికిత్స చేసి హైదరాబాద్ పంపారు.

రైలుప్రమాదాలకు సిబ్బందిపని గంటలు పెంపుదలకు కారణంకాదు

రాజ్యసభలో రైల్వేసహాయమంత్రి ప్రకటన

ప్రమాదాల సంఖ్య తగ్గినటు వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 5: రైల్వేలో రన్నింగ్ సిబ్బంది అదనంగా అనేక గంటలు పని చేయవలసి వస్తున్నందుననే రైలు ప్రమాదాలు పెరుగుతున్నవని రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు చేసిన ఆరోపణలను రైల్వే సహాయమంత్రి శ్రీ పరిమల్ ఘోష్ నిన్నతిరస్కరించారు.

పనిగంటలకు రైలు ప్రమాదాలకు ఎటువంటి సంబంధంలేదని సహాయ మంత్రి స్పష్టం చేస్తూ 18 గంటలు విరామం తీసుకున్న తరువాత ఉద్యోగంలోకి వచ్చిన తరువాత 2 గంటలోనే డ్రైవరు ప్రమాదాలకు కారకుడైన సంఘటనలున్నాయని తెలిపారు.

జూన్ 21, జూలై 14న సికింద్రాబాద్‌లో జరిగిన రెండు పెద్ద ప్రమాదాలపై రైల్వేమంత్రి చేసిన ప్రకటనలపై రాజ్యసభలో జరుగుతున్న చర్చలో శ్రీ ఘోష్ జోక్యం చేసుకుంటూ ప్రమాదాలలో 90 శాతం సిబ్బందికి అదనపు గంటలు పనిచేయటం కారణంకాదని తేలినట్లు పేర్కొన్నారు.

1951 సంవత్సరంలోకంటే రైలు మార్గాల పొడవు ఇప్పుడు రెట్టింపు అయింది. కాని ప్రమాదాల సంఖ్య అపుడుకంటే ఇప్పుడు మూడో వంతుకు తగ్గిపోయింది. ఇప్పుడు రైలుమార్గాలు మొత్తం పొడవు 58 వేల కిలోమీటర్లు. ప్రతి రోజు 10 వేల రైళ్ళు నడుస్తున్నాయి. వీటిని నడపడానికి 10 లక్షల మంది సిబ్బంది ఉన్నారు అని రైల్వే సహాయమంత్రి వివరించారు.

రైలు ప్రయాణికుల భద్రత విషయమై కుంజ్రూ సంఘం చేసిన 377 సిఫార్సులను రైల్వే శాఖ 355ను ఆమోదించిందనీ, 326ను అమలు జరిపిందనికూడా మంత్రి పేర్కొన్నారు. మిగిలినవాటిని రాష్ట్రప్రభుత్వాలతో చర్చలు జరిపి అమలుజరుపుతామని అయన అన్నారు.

1951–52 లో 16145 ప్రమాదాలు జరుగగా ఇపుడు ఈ సంఖ్య 5034 కు తగ్గిపోతుందని అని మంత్రి అన్నారు.

అలహాబాద్—గోరఖ్‌పూర్ ప్రమాదంపై న్యాయవిచారణ జరపాలన్న సభ్యుల కోరికను అయన ప్రస్తావించి, ఇదివరకు అవసరమని భావించినప్పుడల్లా, న్యాయవిచారణ ప్రభుత్వం జరిపించిందని శ్రీ ఘోష్ పేర్కొన్నారు.

12 గంటలకు మించి పనిచేయడం

రైల్వే సిబ్బంది పని గంటలను గురించి శ్రీ ఘోష్ ప్రసంగిస్తూ, వివ్యవస్థలోనైనా ఉద్యోగుల సంతృప్తి చాలా ముఖ్యమనీ, ఏ పరిస్థితులోనైనా సిబ్బందికి 12 గంటలకు మించి ఉద్యోగం చేయవలసిన అవసరం కలుగజేయరాని నిర్ణయించినట్లు మంత్రి అన్నారు.

అవసరం ప్రాతిపదికగా వేతనాలు ఇవ్వాలన్న సూచనను అయన ప్రస్తావించి ఈ అంశం పరిశీలించడానికి రైల్వే బోర్డు ఏక సభ్య వివరాన సంఘాన్ని నియమించినట్లు అయన చెప్పారు.

చర్చక జనసంఘం సభ్యుడు శ్రీ జె. పి. యాదవ్ సమాధానం చెబుతూ రైలు ప్రమాదాల కారణాలపై రైల్వే శాఖ పరిశీలన జరపాలని కోరారు. దూర ప్రయాణీకులకు రైలు సౌకర్యం కలుగ మరో రవాణా సాధనాలు అందుబాటులో లేనందున రైల్వే శాఖ బేధర్మాగా వ్యవహరిస్తున్నదని అయన విమర్శించారు. రైల్వే సహాయమంత్రి ప్రమాదాల గురించి ఇచ్చిన అంకెలన్నీ గారడి అని అయన అన్నారు.

—:o:—

టెల్‌అవీవ్, ఆగస్టు 5 సూయజ్‌కాల్వ తూర్పుతీరం ఇజ్రేల్ ఆధీనంలో వున్నది. ఈ తూర్పుతీరంలో తన సైనిక దళాలను దింపాలని ఈజిప్టు ప్రయత్నిస్తున్నదని ఇజ్రేల్ రక్షణ మంత్రి మోషేడయాన్ నిన్న పార్లమెంటు సమావేశంలో వెల్లడించారు.

ఈ వేసవిలో సూయజ్ రంగంలో జరుగుతున్న పోరాటంలో ఇజ్రేల్ నెగ్గితే